నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
మంగళవారం | మే 07, 2024 | www.navatelangana.com


## అంత్యక్రియలకు ఆర్థిక సాయం



వెంకటయ్య, యాదయ్య, జంగయ్య, బొంకురు చంద్రయ్య, జంగయ్య మరియు గ్రామస్తులు యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ రాజాపూర్**

రాజాపూర్ మండలంలోని చెన్నవెల్లి గ్రామ పంచాయతీకి చెందిన బొంకురు శాంతమ్మ(85) అనారోగ్యంతో మరణించారు. మృతికి బీఆర్ఎస్‌పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. అనంతరం శాంతమ్మ అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు ఐదు వేల ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయ కులు పిట్టల రాములు, బాల నాగయ్య మైబు,మల్లయ్య,శేఖర్, నర్సింలు, లింగ మయ్య,

## కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు మేలు: డీసీసీ ఉపాధ్యక్షులు కమతం విష్ణువర్ధన్ రెడ్డి



**మహమ్మదాబాద్:** కాంగ్రెస్ గెలుపుతోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని డీసీసీ ఉపాధ్యక్షులు కమతం విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం పార్ల మెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్రంలో గడీల పాలన పోయి ప్రజా పాలన వచ్చిందని గుర్తు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి సాధించ నుందన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం తప్పనిసరిగా అమలు చేస్తుందని తెలిపారు. చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మరో ఐదేళ్లు సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు...కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యువజన సంఘం అధ్యక్షుడు పవన్‌కుమార్,మాజీఉపసర్పంచ్ అశోక్‌కుమార్,ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగయ్య,విష్ణు వర్ధన్ రెడ్డి,శ్రీనివాసులు, పత్తి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ విధానాలను చూసి ఓటేయండి

- రాజ్యాంగ మౌళిక సూత్రాలకు ప్రమాదకరం బీజేపీ
- బీజేపీ, బీఆర్ఎస్ బొమ్మ బొరుసు
- లౌకిక విధానాలకు మారుపేరు కాంగ్రెస్
- నాకు ఓటేసి అత్యధిక మేజార్టీతో గెలిపించండి
- చల్లా వంశీచంద్‌రెడ్డి, మహబూబ్‌నగర్ పార్లమెంటు అభ్యర్థి కాంగ్రెస్‌పార్టీ





**ఎన్నికల్లో చెప్పేది ఒకటి ఆచరణ మరోకటి ఉంటుంది. సాధారణ ఎన్నికల తర్వాత మన రాజ్యాంగ మౌళిక సూత్రాలను మార్చేందుకు సైతం బీజేపీ వెనకాడదు. ఇప్పటికే అనేక సార్లు ఆపార్టీ నాయకుల నైజం బయట పడింది. బీజేపీకి చెందిన ఎంపీ అభ్యర్థులు 400 సీట్లలో గెలిస్తే... రాజ్యాంగం ఉండదు, ముస్లీంలకు ఎస్సీ,ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు ఉండవని ప్రకటన కూడా చేశారు. మూడో సారి బీజేపీ గెలిస్తే... తన ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పి సంస్థల నిజమైన విశ్వరూపం బయట పడుతుందని కాంగ్రెస్ అభ్యర్థి సీడబ్ల్యూసీ మెంబరు చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఆయన నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు ఆయన మాటల్లోనే...**

**నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి**

మన దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. మత విధ్వంసాలు రెచ్చగొట్టి అధికారంలోకి రావాలని చూస్తున్నారు. అందరి వాడైనా రాముడిని కొందరికే పరిమితం చేసి రాజకీయ ప్రయోజనం పొందాలని బీజేపీ చూస్తున్నారు. రాజకీయాలలోకి మతం, గుడులు, గోపురాలను తీసుక రావడం సరికాదు. ఎవరి అభిప్రాయాలు వారికి ఉంటాయి. అది రాజ్యాంగం మనకు ఇచ్చిన ప్రాథమిక హక్కు.. హక్కును కాపాడాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలుగా మనపై ఉంటుంది. కాని ఈ దేశంలో 10 ఏళ్లపాటు అధికారంలో ఉన్న బీజేపీ ఒక దేశం, ఒకేమతం, ప్రజఅంటూ కొంతమందికే పరిమితం చేయాలని చూస్తూ... అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా రహస్య ఎజెండాను ముందుకు తెస్తున్నారు. ముఖ్యంగా రాజ్యంగాన్ని మార్చుతామని చెప్పడం లేదు. కాని ఆర్ఎస్ఎస్ వీహెచ్‌ల మూల సిద్ధాంతమే రాజ్యాంగాన్ని మార్చడం. అందుకే గతంలో రాజ్యాంగ పునసమీక్ష చేయాలని ఒక కమిట వేశారు. 370 ఆర్టికల్, రైతు చట్టాలు, ఉమ్మడి పౌరస్మృతి వంటివి బీజేపీ ఎన్నికల మానిఫేస్టోలో లేనివి అమలు చేశారు. ఈసారి కూడా రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తారు. అందుకే కాంగ్రెస్‌ను గెలిపించి రాజ్యాంతో పాటు ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరుతున్నాం.

**వంశీచంద్‌రెడ్డికి అపూర్వ స్పందన**

మహబూబ్‌నగర్ పార్లమెంటు నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థికి అపూర్వ స్పందన లబిస్తోంది. ముఖ్యంగా బీఆర్ఎస్, బీజేపీ విధానాలను ఎండగడుతున్నారు. 10 ఏళ్లపాటు అధికారంలో ఉన్న బీజేపీ బీఆర్ఎస్ ఏమి ఒరగ బెట్టిందో చెప్పాలని నిలదీస్తున్నారు. రెండు సార్లు అధికారంలో ఉన్నా...పాలమూరు అభివృద్ధికి ఏమాత్రం ఉపయోగపడలేదు. బీజేపీ బీఆర్ఎస్ విధానాలు బొమ్మబొరుసు లాంటివి. ఎన్నికల తర్వాత ఈ రెండు పార్టీల వారు కలిసిపోతారు. ఈజిల్లాలో నిర్మాణం చేసినకెఎల్ఐ, జూరాల, బీమా, నెట్టేంపాడు, కోయిల్‌సాగర్ వంటి భారీ ప్రాజెక్టులు నిర్మించింది కాంగ్రెస్ పార్టీనే. అందుకే కేంద్రంలో అధికారంలోకి కాంగ్రెస్ రావాలంటే మీరంతా ఓటేసీ అత్యంత మేజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. నియోజవర్గంలోనూ.. ఈసారి కాంగ్రెస్‌ను బలపరచడానికి ఏడు నియోజకవర్గాల ప్రజలు సిద్దంగా ఉన్నారు.

## ఇల్లు లేని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు :ఎమ్మెల్యే యెన్నం

**నవ తెలంగాణ- మహబూబ్ నగర్**



ఇల్లు లేని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. సోమవారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబ్ నగర్ గ్రామీణ మండలం పరిధిలోని చౌదర్ పల్లి, జమిస్తాపూర్, బొక్కలోన్పల్లి, ధర్మాపూర్, అల్లీపూర్ గ్రామాలలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని ప్రసంగించారు . మన పాలమూరు ముద్దు బిడ్డ ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నారని, మనకు కావల్సినంత అభివృద్ధిని వచ్చే ఐదు సంవత్సరాలలో చేసుకుందామని ఆయన చెప్పారు. మహిళా సంఘాలకు కోటి రూపాయల వరకు రుణాలు ఇప్పించే విధంగా ప్రణాళికలు రూపొందించారు అని, మీరే కొందరికి ఉద్యోగాలు కల్పించే విధంగా మహిళా శక్తి ని తయారు చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి గారు ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం లో మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రి గా ఉన్నప్పుడు ఉపాధి హామీ పథకం ఆలోచన చేసారని పేదరిక నిర్మూలనకు ఉపాధి హామీ పథకం ఎంతో తోడ్పడుతుంది అని భావించి ఉపాధి హామీ పథకాన్ని అమలు చేశారని, ఈ సారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నాలుగు వందల రూపాయలకు ఉపాధి హామీ పథకం అమలు చేస్తామని ఆయన చెప్పారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజేపి ప్రభుత్వం వల్ల మనకు కలిగిన లాభం ఏమీలేదు అని ఆయన చెప్పారు. సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చి ఉన్న ఉద్యోగాలు తొలగించిన మోడి ప్రభుత్వం మనకు అవసరమా అని ఆయన ప్రశ్నించారు . పెట్రోల్ డీజిల్ ధరలను మార్కెట్ ధర కంటే ఎక్కువ ధరకు అమ్మి పేద మధ్యతరగతి ప్రజలను ఆర్థిక పరిస్థితిని దిగజార్చారని, కార్పోరేట్ పెద్దలకు మాత్రం లక్షల కోట్ల రూపాయల మాఫి చేసిండు కాని దేశానికి అన్నం పెట్టే రైతన్నకు మాత్రం సున్నం పెట్టిండు అని ఆయన ఆరోపించారు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాచన్ పల్లి తాండా కు చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అశోక్ ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే సమక్షంలో లో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశం మొత్తం ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ వైపే చూస్తుందని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నా సంక్షేమ పథకాలు, ఆరు గ్యారెంటీ పథకాలను చూసి ఆకర్షితులై ఈ రోజు కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రతి గడపకు కాంగ్రెస్ సంక్షేమాలు ఆరు గ్యారెంటీ పథకాలు, మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలను ప్రజలకి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అశోక్, శేఖర్ నాయక్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ నాయక్, వెంకటాపురం మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, మహ్మద్ ఖాజా ,మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, బెక్కెరి మధుసూదన్ రెడ్డి, భీమయ్య, మల్లు నర్సింహ్మారెడ్డి, శేఖర్ నాయక్, ధర్మపూర్ నర్సింహ్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం దేశ ప్రజల ఆత్మ

**నవతెలంగాణ- జడ్చర్ల**

రాజ్యాంగం దేశ ప్రజల ఆత్మని బీసీసేన నియోజకవర్గం కార్యదర్శి రామస్వామి, మండలప్రధాన కార్యదర్శి గొడుగు నర్సిములు లు అన్నారు. జడ్చర్ల పట్టణం లోని బీసీసేన కార్యాలయం లో బీసీసేన మండలనాయకుల సమావేశం లోబీసీసేన నియోజకవర్గం కార్యదర్శి రామస్వామి, మండలప్రధాన కార్యదర్శి గొడుగు నర్సిములు లు మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించి హామీలను అమలు ను విస్మరించా రని పార్లమెంట్ ఎన్నికలప్రచారం లో ప్రజలు నిలదీస్తా రనే భయం తోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీజేపీ అధికారం లోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తారని, దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు, మరో పక్క ప్రధాని మోడీ రాజ్యాంగానికి రక్షణగా ఉంటామని బహిరంగంగా ప్రకటిస్తున్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓటు బ్యాంకు రాజకీయాలకు తెరలేపడం తగదన్నారు, సూర్యచంద్రులు ఉన్నంత వరకు రాజ్యాంగం ఉంటుందని, కాలమాన పరిస్థితులకు అనుగుణంగా, రాజ్యాంగాన్ని సవరించడం తప్ప రాజ్యాంగాన్ని పూర్తిగా రద్దు చేసే అధికారం, ఎవరికి లేదని, ప్రజల భావోద్వేగాలతో ఎన్నికల ప్రచారం నిర్వహించడం రేవంత్ రెడ్డి దిగజారుడుతనానికి నిదర్శనమనిఅన్నారు, ఈ కార్యక్రమంలో బీసీసేన నియోజకవర్గం కార్యదర్శి రామస్వామి, మండలప్రధాన కార్యదర్శి గొడుగు నర్సిములులో శివ శివ శంకర్, రాము, రమణ కుమార్, నరేందర్ పాల్గొన్నారు.

## రెండు బైకులు ఢీ : ఒకరు మృతి

**జడ్చర్ల:** జడ్చర్ల సిగ్నల్ గడ్డ చౌరస్తాలో మోటార్ సైకిల్ ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చేందిన ఘటన జడ్చర్ల పట్టణంలోని సిగ్నల్ గడ్డ చౌరస్తాలో నిన్న రాత్రి 10 గంటల సమయంలో జరిగింది.ఎస్ఐ చంద్రమోహన్ తెలిపిన వివరాల ప్రకారం జడ్చర్ల పట్టణం భవాని నగర్ కాలనీకి చెందిన పాత్లవత్ సురేష్ 30 సంవత్సరాలు తలకు బలమైన గాయం తగలడం వల్ల చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.తలకి బలమైన గాయం తగలడం వల్ల సోమవారం ఉదయం ఐదున్నర గంటల ప్రాంతంలో చనిపోయారని తెలిపారు.దీంతో బైక్ పై ఉన్న స్నేహితుడు నాగరాజు కు స్వల్ప గాయాలు అయ్యాయి. పాత్లవత్ సురేష్ భార్య సరోజ ఫిర్యాదు మేరకు ఎస్ఐ చంద్రమోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కేఐఓ నేషనల్ చాంపియన్ షిప్‌కు అర్ష్ జమీల్ ఎంపిక

- అర్ష్ జమీల్ ను కింగ్ షో టోకాన్ కరాటే దూ ఇండియా ప్రతినిధులు

**నవతెలంగాణ- మహబూబ్ నగర్**

జిల్లా కేంద్రానికి కింగ్ షోటోకాన్ కరాటే దూ ఇండియా విద్యార్థి అర్ష్ జమీల్ ఈనెల 8 నుంచి 12 వరకు ఉత్తరాఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్‌లో జరిగే కరాటే దూ ఇండియా ఆర్గనైజేషన్ నేషనల్ చాంపియన్షిప్ పోటీలకు ఎంపికైనట్లు ఫౌండర్, సీనియర్ , కరాటే మాస్టర్ జహంగీర్ పాషా ఖాద్రీ తెలిపారు.ఈ విద్యార్థి నా వద్ద 12 ఏళ్ల నుంచి కరాటేలో శిక్షణ పొందుతున్నట్లు తెలిపారు. ఈ ఏడాది మార్చి 3వ తేదీన హైదరాబాద్లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో అర్ష్ జమీల్ కటాలో ప్రతిభచాటి బంగారు పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ పోటీల్లో అర్ష్ జమీల్ తెలంగాణ రాష్ట్రం నుంచి (18-20 ఏళ్ల) కటా విభాగంలో పోటీపడుతున్నట్లు తెలిపారు. అర్ష్ జమీల్లో అంతర్జాతీయస్థాయి పోటీల్లో మూడు పతకాలు, జాతీయ స్థాయిలో ఎన్నో పతకాలు సాధించినట్లు తెలిపారు. పలుసార్లు కటాస్ లో గ్రాండ్ చాంపియన్ షిప్ లు పొందినట్లు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ తరపున పలుసార్లు కరాటే పోటీల్లో పాల్గొని ప్రతిభచాటి పతకాలు సాధించారు.

సోమవారం జిల్లా కేంద్రంలో సోమవారం అర్ష్ జమీల్ ను కింగ్ షో టోకాన్ కరాటే దూ ఇండియా ప్రతినిధులు అభినందించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా కింగ్ షోటోకాన్ వైస్ చైర్మన్, జిల్లా వాలీబాల్ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి చెన్న వీరయ్య మాట్లాడుతూ కింగ్ షోటోకాన్ విద్యార్థి ఉత్తరాఖండ్ లో జరిగే జాతీయస్థాయి కరాటే పోటీల్లో పాల్గొంటున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ పోటీల్లో మెరుగ్గా రాణించి పతకం సాధించి రాష్ట్రం, జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో కింగ్ షోటోకాన్ కరాటేదూ ఇండియా ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ పాల్గొన్నారు. అదే విధంగా జాతీయస్థాయి పోటీలకు వెళుతున్న అర్ష్ జమీల్ ను నిహన్ షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే ఆర్గనైజేషన్ ఇండియా అధ్యక్షులు, స్టైల్ చీఫ్ రవీందర్ అభినందించారు. జాతీయస్థాయి పోటీల్లో పతకం సాధించాలని ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ పార్టీ ద్వారానే జనాభా ప్రకారం రిజర్వేషన్ల పెంపు

**నవ తెలంగాణ- మహబూబ్ నగర్**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే దేశంలో పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు పెంచనున్నట్లు టీపీసీసీ ఆదివాసీ విభాగం చైర్మన్ బెల్లయ్య నాయక్ అన్నారు. జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ అధ్యక్షులు లింగం నాయక్ ఆధ్వర్యంలో బెల్లయ్య నాయక్, రాష్ట్ర వైస్ చైర్మన్ రఘునాయక్ తదితరులు సోమవారము మాచన్ పల్లి తండా, పూజారితండాలో పర్యటించారు. ఈ సందర్భంగా బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ ముస్లిం రిజర్వేషన్లు రద్దుచేస్తామని బీజేపీ అంటున్నదని, కాంగ్రెస్ పార్టీ సామాజిక అణచివేత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇచ్చినట్లు తెలిపారు. కులప్రాతిపదికన రిజర్వేషన్లు తీసివస్తామంటూ బీజేపీ నాయకులు చెబుతున్నట్లు తెలిపారు.. కులప్రాతిపదికన రిజర్వేషన్లపై మోదీ, బీజేపీ అనుకూలమా, వ్యతిరేకమా అనేది స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు పెంచుతామని ప్రకటించిన కాంగ్రెస్ కు ఓటు వేయాలో, రిజర్వేషన్లను తీసివేస్తామన్న చెబుతున్న బీజేపీ కి ఓటు వేయాలో ప్రజలు ఆలోచించుకోవాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నిరుద్యోగ గ్రాడ్యుయేట్లకు మొదటి ఉద్యోగం కింద ఏడాదికి రూ. లక్ష, కుటుంబంలోని మహిళకు ఏడాదికి రూ. లక్ష, ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉపాధిహామీ పథకం కింద కూలీలకు రూ.250 నుంచి రూ.400ల వరకు పెంచనున్నట్లు తెలిపారు. దేవుని పేరు మీద బీజేపీ ఓట్లు అడుగుతుండడం సరికాదన్నారు. మహబూబ్నగర్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి కి మద్దతుగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వైస్ చైర్మన్ రఘునాయక్ మాట్లాడుతూ గిరిజన తండాల్లో కాంగ్రెస్ పార్టీకి అపూర్వ ఆదరణ లభిస్తున్నదని, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజార్టీలతో గెలుస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు తులసీరాం, నాయకులు రవినాయక్, రఘునాయక్, వినోద్ నాయక్, లలితాబాయి , శంకర్ నాయక్ లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పలు తండాల్లో రాష్ట్ర చైర్మన్ పర్యటన

**జడ్చర్ల :** జడ్చర్ల పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. జడ్చర్ల మండలం కోడ్గల్ గ్రామంలో పార్ల మెంటు అభ్యర్థి వంశీచంధ్ రెడ్డి గారికి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి.ఈ పార్ల మెంటు ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీకి అధిక మెజా రిటీ ఇచ్చి చల్లా వంశీచంద్ రెడ్డిని గెలిపించాలని అన్నారు. ప్రచారంలో గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటోను ఢీకొట్టిన లారీ : ఒకరి మృతి.

**నవతెలంగాణ- జడ్చర్ల**

జడ్చర్ల మండలం జాతీయ రహదారి చిట్టే బోయిన్పల్లి దగ్గర ఆటోను కంటైనర్ లారీ వెనుక నుంచి ఢీకొట్టింది. . దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఆంగోత్ హన్లీ కి కాళ్లు విరిగి రెండు కాళ్లు నుజ్జు నుజ్జు అయ్యాయి. అయినా లారీ ఆపకుండా వెళ్లిపోయారు. 108 అంబులెన్స్ లో మహబూబ్‌నగర్ జనరల్ హాస్పిటల్ కి తరలించగా చికిత్స పొందుతూ ఉదయం 8 గంటల ప్రాంతంలో మృతి చెందింది. అలాగే ఆటోలో ప్రయాణిస్తున్న మిగతా ఇద్దరు రమా వత్ పద్మ, ఆంగోత్ శ్రీను లకు స్వల్ప గాయాల య్యాయి ప్రమాదంపై ఆంగోత్ శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై చంద్రమోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జ్ఞానం చిగురిస్తేనే పుస్తకం



**నవతెలంగాణ- మహమ్మదాబాద్**

జ్ఞానం చిగురిస్తానే పుస్తకమని ఒక మంచి పుస్తకం నోరు మంది స్నేహితులతో సమానమని ఆర్యసమాజ్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ మురళీధర్ రావు అన్నారు. సోమవారం విశ్రాంతి ఉపాధ్యాయుడు రచయిత రంగస్థలం నటులు ఏపూరి కిష్టయ్య రచించిన తీర్థములు అనే మానవతే జీవితానికి కావలసిన సత్యనేషణ మార్గములు కరదీపికను బాలుర ఉన్నత పాఠశాల లో అరవిందం కుమార్ అధ్యక్షతన తీర్థములు పుస్తకమును ఆవిష్కరించారు. ముందుగా పుస్తక రచయిత కిష్టప్ప సత్యమ్మ దంపతులను పూలమాలలు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ. కిష్టప్ప విశ్రాంతి సమయంలో తమ మేధాశక్తినంత ఉపయోగించి పదిమందికి మంచి జ్ఞానం అందించేందుకు తీర్థములు అనే పుస్తకము రచించారన్నారు. ఈ కార్యక్రమంలో పుస్తక సమీక్షలు ములుగు అంజయ్య, శతవాదని ప్రధాన వక్త నాగిరెడ్డి, అతిథులు కృష్టారెడ్డి, రాజు నాయక్, శ్రీనివాసులు, మురళీధర్, విజయానంద్ రెడ్డి, బాల్‌రాజు పాల్గొన్నారు.

## వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించాలి

- టీజీ పేటా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దూమర్ల నిరంజన్

**నవ తెలంగాణ- మహబూబ్ నగర్**



రాష్ట్ర వ్యాప్తంగా వ్యాయా మ విద్య ఉపాధ్యా యులను మానసిక క్షోభకు గురి చేస్తున్న ఉన్నతీకరణ అంశాన్ని పార్లమెంటు ఎన్నికల ఫలితాలు ముగిసిన వెంటనే పరిష్కరించాలని టీజీ పేటా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దూమర్ల నిరంజన్ అన్నారు. జిల్లా కేంద్రంలో సోమవారము జరిగిన తెలంగాణ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం (టీజీ పెటా) జిల్లా కమిటీ సమావేశానికి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దూమర్ల నిరంజన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యాయామ విద్య ఉపాధ్యాయులను మానసిక క్షోభకు గురి చేస్తున్న ఉన్నతీకరణ అంశాన్ని పార్లమెంటు ఎన్నికల ఫలితాలు ముగిసిన వెంటనే పరిష్కరించాలని , కోరారు. టెట్‌కు సంబంధించి జాతీయ ఉపాధ్యాయ మండలి పంపిన పూర్తిస్థాయి వివరణను రాష్ట్ర పాఠశాల విద్యా కమిషనర్ వెల్లడి చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న డీఏ లను ఎలక్షన్ కమిషన్ ప్రత్యేక అనుమతి తీసుకొని మంజూరు చేయాలని , ఎన్నికలు మూగిసిన వెంటనే అన్ని క్యాడర్ల పదోన్నతులు చేపట్టాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో విధులు నిర్వహించిన ఎస్ఎస్‌టి, ఎఫ్ ఎస్ టి వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు ఒక నెల గ్రాస్ శాలరీ అందే విధంగా జిల్లా ఎన్నికల అధికారి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.. సమావేశంలో సంఘం సలహాదారులు సూర్య ప్రకాష్, కోశాధికారి మొగులాల్ సంఘం సభ్యులు ఆనంద్ కుమార్, శంకర్ నాయక్, సుచేతస్ రెడ్డి, రాములు, మోయిన్, శ్రీనివాసులు, రాజు, అంజమ్మ పాల్గొన్నారు.

## నేత్ర దానం చేసిన విశ్రాంత ఉపాధ్యాయురాలు





**నవతెలంగాణ మహబూబ్ నగర్**

మానవ జన్మ పుట్టడం.. గిట్టడం కాలచక్రంలో ఒక భాగమైనా... మనం చనిపోతూ కూడా నలుగురు ఉపయోగపడేలా ఏదో ఒక పని చేయాలని ఆలోచించేవారు చాలా అరుదు. అలాంటి వారిలో మహబూబ్ నగర్ రాంనగర్ చెందిన విశ్రాంత ఉపాధ్యాయురాలు విజయ లక్ష్మీ(62) తన మరణాంతరం నేత్ర దానం చేసి ఆదర్శంగా నిలిచారని రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్ తెలిపారు. సోమవారం ఆమె తన కళ్ళను దానం చేశారు ఎయిడెడ్ పాఠశాలలో సుధీర్ఘ కాలంగా ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహించిన విజయలక్ష్మీ ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్ది అప్పట్లో అందరి మన్ననలు అందుకొన్న విజయ లక్ష్మీ ఆదివారం ఆకస్మికంగా మృతి చెందినట్లు వారు వెల్లడించారు. నేత్ర దానం చేసి ఇద్దరికి చూపును ప్రసాదించాలనే విజయ లక్ష్మీ చివరి కోరిక మేరకు ఆమె కుమారుడు రాజేష్ , సోదరుడు యాదగిరి లు స్థానికంగా ఉన్న లయన్ నరేందర్, రాఘవ లకు సమాచారం ఇచ్చారని తెలిపారు. ఈ విషయంగా వారు రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ కు విషయం వివరించగా దీంతో సత్వరమే స్పందించిన నటరాజ్ ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి కి చెందిన టెక్నీషియన్ శివ కు సమాచారం అందిం చారు. సత్వరమే స్పందించిన విజయ లక్ష్మీ ఇంటి కి చేరుకొని ఆమె నుంచి కార్నియా ను సేకరించారు. అనంతరం విజయ లక్ష్మీ కుటుంబ సభ్యులకు కార్నియా సేకరించినట్లు టెక్నీషియన్ శివ ధృవ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా లయన్ నటరాజు మాట్లాడుతూ నేత్ర దానం చేసిన విశ్రాంత ఉపాధ్యాయురాలు విజయ లక్ష్మీ కుటుంబ సభ్యులను అభినందించారు. ఇప్పటి వరకు మహబూబ్ నగర్ పట్టణం లో 162 మంది నుంచి కార్నియా ను సేకరించినట్లుతెలిపారు. మరణానంతరం నేత్ర దానం చేస్తే ఇద్దరికి చూపును ఇచ్చిన వారమవుతామని అన్నారు. నేత్ర దానం చేసేందుకు 9666900900కు సంప్రదించాలని కోరారు.

## కాంగ్రెస్ ను నమ్మే పరిస్థితి లేదు

- జెడ్పీటీసీ మాచరం శ్రీనివాస్ రెడ్డి

**నవతెలంగాణ- మహమ్మదాబాద్**



ఆరు గ్యారంటీలు అమలులో కాంగ్రెస్ విఫలమైందని అందుకు ప్రజలు కాంగ్రెస్ నమ్మి పరిస్థితుల్లో లేరని ఉమ్మడి గండీడ్ మండల జెడ్పిటిసి మాచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజలందరూ కారు గుర్తుపై ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉన్నదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కరువు తాండవిస్తుందన్నారు. తప్పుడు హామీలే ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ను ప్రజలు ఈ ఎన్నికల ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేశ్వర్, నాయకులు అశోక్ రెడ్డి, చింతకింది కేశవులు,గోవర్ధన్ రెడ్డి,సాబేర్,నర్సిములు, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## జోరుగా బీఆర్ఎస్ ప్రచారం



**ఆత్మకూరు :** మండలంలోని వివిధ గ్రామాలలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి మన్నే శ్రీనివాసరెడ్డిని బలపరచాలని , కారు గుర్తుకు ఓటేయాలని ప్రచారం నిర్వహించారు. సోమవారం రేచింతల ,తూంపల్లి, కతేపల్లి, గ్రామాలలో ప్రచారం కొనసాగించారు . ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు , బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, రేచింతల పీఏసీఎస్ అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి, నాయకులు రామకృష్ణ, అంజనేయులు, కిష్టన్న ,వీరేశలింగం ,వివిధ గ్రామాల అధ్యక్షులు బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించాలి

- ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**పెబ్బేరు:** బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ని గెలిపించాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని రంగాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించాలని అన్నారు. ఉపాధిహామీ కూలీల దగ్గరికి వెళ్లి బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదని, ఆ పార్టీ నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మొద్దని అన్నారు. ఎన్నికల ప్రచారంలో జెడ్పీటీసీ పెద్దింటి పద్మా వెంకటేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రి స్వామి, సర్పంచ్ గటయ్య, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం

- ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్



**వనపర్తి :** పోలింగ్ నిర్వహణలో ఒక్క పొరపాటు కూడా జరగడానికి వీలులేదని, ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారులతో కీలక పాత్ర ఉంటుందని వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ సూచించారు. సోమవారం వనపర్తి అసెంబ్లీ నియోజక వర్గానికి కేటాయించిన పీఓలు, సహాయ పీఓ లకు ఎన్నికల నిర్వహణ, ఈ .వీ.ఎం ల పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమనికి 389 మంది పీఓ, సహాయ పీఓలు హాజరయ్యారు. ఈ శిక్షణ తరగతులను జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలు కాపాడటానికి ఎన్నికలను పారద ర్శకంగా పకడ్బందీగా నిర్వహించడం చాలా ముఖ్యమని అన్నారు. పోలింగ్ స్టేషన్లో అడుగుపెట్టిన తర్వాత అక్కడి పరిస్థితులను అదుపులో ఉంచుకునే బాధ్యత పీవో, ఏపీవోలపై ఉందన్నారు. ఈ.వీ.ఎంల నిర్వహణలో, వివిధ రకాల ఫారాలు నింపడంలో అనుమానం వచ్చినా ఇక్కడే మాస్టర్ ట్రైనర్ ద్వారా నివృత్తి చేసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజున మాత్రం ఒక్క తప్పు జరగడానికి వీలు లేదని తెలిపారు. పీ. ఓ డైరీ నీ బాగా చదవాలని, పోలింగ్ రోజున ప్రిసైడింగ్ అధికారి అక్కడి పోలింగ్ స్టేషన్ కు సుప్రీం బాస్‌గా ఉంటారని వారి అధికారాలను వివరించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు విధుల పట్ల కఠినంగా ఉండాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు వస్తె సెక్టోరియల్ అధి .కారులకు తెలియజేసి సహాయం పొందాలని సూచించారు. ఈ సారి 19 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున రెండు బ్యాలెట్ యూనిట్లు ఉంటాయని, ఈ.వి.యం ను ఎలా అనుసంధానం చేయాలో ఒకటికి రెండు సార్లు ఇక్కడే చూసుకోవాలన్నారు. మాస్టర్ ట్రైనర్లు, ఎన్నికల సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంబడి ఉన్నారు.

## ఉపాధి హామీని నిర్వీర్యం చేసేందుకు కుట్ర

- వ్య.కా.స జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు



**వీపునగండ్ల :** జాతీయ గ్రామీణ ఉపాధి పథకంను నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని వ్య.కా.స జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు అన్నారు. సోమవారం మండలంలోని గోపాల్దిన్నెలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బృందం ఆధ్వర్యంలో ఉపాధి పనులను సందర్శించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ఉపాధి పథకానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో నిధులు తగ్గించి పథకాన్ని తిసేందుకు కుట్ర చేస్తుందన్నారు. కూలీలకు వసతులు కల్పించడంలో విఫలమైందన్నారు. పని ప్రదేశాల్లో కలుషితమైన నీళ్ల తాగి అనంతమ్మ కూలికి , వాంతులు, విరోచనాలకు గురై పనికి రావడం లేదన్నారు. మినరల్ వాటర్ కూలీలకు అందుబాటులో ఉంచాలన్నారు. 45 డిగ్రీల ఉష్ణోగ్రత ఉన్న పనులు చేస్తున్న కూలీలకు టెంటు సౌకర్యం ఏర్పాటు చేయడం లేదన్నారు. గ్రామంలో మూడు ప్రదేశాలలో పనులు చేపట్టడం జరుగుతు ఉందన్నారు మధ్యాహ్నం 12:30 గంటల వరకు పని ప్రదేశంలో కూలీలు పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. పనివేళలో మార్పులు తెచ్చి ఉదయం ఆరు గంటల నుంచి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో జరగరాని సంఘటనలు జరిగితే అధికారులే బాధ్యత వహించాలన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా అన్ని పని ప్రదేశాల్లో కుండలలో నీళ్ల ఏర్పాటు చేయాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు నియమించాలని డిమాండ్ చేశారు. రోజు రూ. 600లు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్‌కు అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నిరంజన్ మండల కమిటీ సభ్యులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా ఎన్నికల ప్రచారం



**అమరచింత:** అమరచింత మున్సిపాలిటీ లోని ఆరవవార్డులో సోమవారం పార్లమెంటు ఎన్నికల ప్రచారాన్ని కాంగ్రెస్ శ్రేణులు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయుబ్ ఖాన్ ఇంటింటి ప్రచారం చేశారు. సీపీఐ(ఎం) కౌన్సిలర్ మాధవి, సురేష్ లు అవార్డులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులను చిత్తుగా ఓడించి కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తిరుమలేష్, కాంగ్రెస్ నాయకులు జుబేర్, రఘు, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## పేదలను ఆదుకునేది కాంగ్రెస్సే..

– కాంగ్రెస్ నాయకులు



ఆత్మకూరు : పట్టణ ,మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వంశీ చంద్ రెడ్డిని బలపరుస్తూ చేతి గుర్తుకు ఓటు వేయాలని, పేదలను ఆదుకునేది కాంగ్రెస్ పార్టీ అని చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మండలంలోని బాల కిష్టాపురంలో మండల కార్యదర్శి మొబైల్ ఖాజా ,మాజీ సర్పంచ్ తుకారం నాయక్ ,వెంకటేష్, మొట్లంపల్లి గ్రామంలో దశరథ్, మేడపల్లి గ్రామంలో దివాకర్, గొల్ల చంద్రుడు ,ఆరేపల్లి గ్రామంలో మండల మాజీ అధ్యక్షులు రహమతుల్లా, పిఎసిఎస్ అధ్యక్షులు గాడి కృష్ణమూర్తి ,బంగారు భాస్కర్, ప్రభాకర్ రెడ్డి ,ఆత్మకూరు పట్టణంలో ఐదో వార్డు నందు మాజీ సర్పంచ్ మొగిలి గంగాధర్ గౌడ్ ,గాలి పంపు శ్రీనివాసులు, టాంక్ ఆంజనేయులు, ఆరో వార్డు నందు మేదరి శ్రీనివాసులు, మూడో వార్డు నందు రవికాంత్, తెలుగు నాగేష్ ప్రచారం చేశారు.

## కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిని గెలిపించండి

- ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్

**పానగల్ :** నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలను ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి మెజార్టీతో గెలిపించాలని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని తెల్ల రాళ్లపల్లి తండాలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బాల్య నాయక్ అధ్యక్షతన ఎన్నికల సభ నిర్వహించారు. అనంతరం బీజేపీని , బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీపీఐ(ఎం), కాంగ్రెస్ కార్యకర్తలు తో పాటు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రులు జూపల్లి కృష్ణారావు , సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి, ఎండీ జబ్బార్ , సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం. బాల్య నాయక్ , మాజీ జడ్పీటీసీ రవి , మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు తండా మాజీ సర్పంచ్ , కాంగ్రెస్ నాయకులు రాజు నాయక్, ఐద్వా మహిళా సంఘం జిల్లా నాయకురాలు చిట్టెమ్మ బాబు నాయక్ , కాంగ్రెస్ నాయకులు రవితేజ, కార్యకర్తలు మహి ళలు ర్యాలీ నిర్వహించి ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం దేవాలయం దగ్గర జరిగిన ఎన్నికల సభ సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బాల్యా నాయక్ అధ్యక్షతన జరిగిన సభను ఉద్దేశించి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రులు జూపల్లి కృష్ణారావు , వనపర్తి జిల్లా సీపీఐ(ఎం), జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ మాట్లాడారు. మతోన్మాదం పేరుతో చిచ్చు పెడుతూ రాజ్యాం గాన్ని మార్చడానికి బీజేపీ ప్రయత్నం చేస్తుందని అన్నారు. దళితులు, గిరిజనులకు రక్షణ కరువైందని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్‌లను చిత్తుగా ఓడించి వామపక్షాలు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థిని డాక్టర్ మల్లురవిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సీపీఐ(ఎం నాయకులు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# బీజేపీ బందీఖాన నుంచి దేశాన్ని విముక్తి చేద్దాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్



**నవతెలంగాణ - వనపర్తి** బీజేపీ బందీఖాన నుంచి దేశాన్ని విముక్తి చేద్దామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీజబ్బార్ పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీఐటీయూ వనపర్తి జిల్లా కార్యాలయంలో సోమవారం "బీజేపీ బందీఖాన నుంచి దేశాన్ని విముక్తి చేద్దాం. ఓటుతో బీజేపీని ఓడిద్దాం..మత రాజ్యం వద్దు.. ప్రజాస్వామ్యమే హద్దు...అని సీపీఐ(ఎం) ముద్రించిన పుస్తకాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ బీజేపీ, దాని మిత్ర పక్షాలను ఓడించాలని ఇండియా వేదిక భాగస్వాములైన కాంగ్రెస్ నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గంలో మల్లురవి హస్తం గుర్తుకు ఓట్లు వేసి వేయించి గెలిపించాలన్నారు. మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికలలో బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించాలని, కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవికి హస్తం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. పదేళ్ల బీజేపీ పాలనలో ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని, ఎమర్జెన్సీని మించిన నియంతృత్వ పోకడలు పోతున్న దని రాజ్యాంగం మౌలిక సూత్రాలైన ప్రజాస్వామ్యం, లౌకిక విలువల మీద దాడి చేస్తున్నదని ,మతం పేరుతో రాముడి పేరుతో ప్రజల దృష్టిని మరలిస్తుందని అన్నారు. మత ప్రాతిపదిక మీద ప్రజల మధ్య విభజన సృష్టిస్తున్నదని విమర్శించారు. ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నదని , ఈ సారి మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేసి మతరాజ్యం స్థాపించాలని బీజేపీ ప్రయత్నిస్తున్నదని అన్నారు. కుల వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా కుల వివక్షను కొనసాగించేందుకు పూనుకుం టున్నదని ఈ చర్యలు ప్రజల శాంతియుత సహజీ వనానికి దేశ సమైక్యతకు శ్రామికుల ఐక్యతకు ప్రమాదం అన్నారు. సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ప్రసంగిస్తూ పదేండ్ల మోడీ పాలనలో ధరలు తారాస్థాయికి చేరుకు న్నాయని, ధరలు తగ్గిస్తానన్న మోడీ ధరలు విపరీతంగా పెంచార ని 63 రూపాయలు ఉన్న పెట్రోల్ లీటరు 111 రూపాయలు చేశారని, 45 రూపాయలు ఉన్న డీజిల్ 100 రూపాయలు చేశారని, 410 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ 1200 చేసి 200 తగ్గించి 1000 రూపాయలు గ్యాస్ సిలిండర్ చేశారని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి యజమానులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చారని విమర్శించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తారన్న హామీ హుష్ కాకి అయిందని ,కనీసం 30 లక్షల ఖాళీలు ఉన్న భర్తీ చేయలేదని విమర్శించారు. మోడీ మాటలకు చేతులకు సంబంధం లేదని, మాటలు మతం పిచ్చి రెచ్చగొట్టే పద్ధతుల్లో మాట్లాడు తున్నారని , ఇలాంటి మతోన్మాద బీజేపీని ఓడించాలన్నారు. బీఆర్ఎస్ ఎంపీగా గతం లో అనేక సార్లు గెలిచిన రాములు కుమారుడు బీజేపీ నుంచి పోటీ చేస్తున్నారని తండ్రి ఏమి చేశారని కుమారుడు బీజేపీ సెంటిమెంటుతో ఓట్లు తీసుకోవాలని చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ(ఎం) వనపర్తి పట్టణ నాయకులు పట్టణ కమిటీ సభ్యులు గంధం మదన్ ,పరమేశ్వర ఆచారి, నాయకులు జి. బాల స్వామి బిసన్న, గంధం గట్టయ్య, జీ. మన్యం, గోర్ల భాస్కరు,రత్నయ్య,ఎం.మన్యం,ఎల్లయ్య పాల్గొన్నారు.

## జిల్లాలో విస్తృతంగా వాహనాల తనిఖీ

- రూ.1,92,000లు, 48 లీటర్ల మద్యం స్వాధీనం

**నవ తెలంగాణ - వనపర్తి**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి ఆదేశాల మేరకు.. వనపర్తి జిల్లా లో అన్ని పోలీస్ స్టేషన్లో వాహనాలు తనిఖీలు నిర్వహించారు. వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 48 లీటర్ల మద్యం, పెద్దమందడి పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.89,500/-, అమరచింత పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.52,000/- గోపాల్పేట్ బుద్ధారం చెక్పోస్ట్ దగ్గర రూ.50,500/లు ఎలాంటి అనుమతి పత్రాలు లేనందున సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. ఆదివారం రాత్రి వరకు జిల్లాలలో మొత్తం రూ. 1,92,000లు, వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 48 లీటర్ల మద్యం పట్టుబడినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తామని, నగదు, మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంటుందని, మోడల్ కోడ్ అమలులోకి వచ్చినందున ప్రజలు రూ.50వేల రూపాయల నగదు కంటే ఎక్కువ మొత్తంలో తీసుకెళ్లే వారు పెద్ద మొత్తంలో బంగారం, ఇతర వస్తువులను తీసుకెళ్లేవారు ఆధారాలను చూయించాలన్నారు.లేనిచో నగదు, తదితర వస్తువులు, బంగారం ఆభరణాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## వంశీచంద్‌రెడ్డిని బలపర్చండి

- టీపీసీసీ అధికార ప్రతినిధి కే నాగరాజ్ గౌడ్

**ఆత్మకూర్ :** ఆత్మకూరు పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వంశీ చంద్రారెడ్డిని బలపరిచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టీపీసీసీ అధికార ప్రతినిధి కే నాగరాజుగౌడ్ ఒక ప్రకటనలో కోరారు. పేద ప్రజలకు అండగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన వీధుల గుండా , వీధులలో తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు , మాజీ ఎంపీపీ వల్లభ గంగాధర్ గౌడ్, ఆత్మకూరు పీఎస్ఎస్ అధ్యక్షులు గాడి కృష్ణమూర్తి, మాజీ అధ్యక్షులు రహమతుల్లా, నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, బంగారు భాస్కర్, ఆత్మకూరు పట్టణ యూత్ అధ్యక్షులు వంశీ, నాగేంద్రం, రాజు, గోపాల్ యాదవ్,శీను అక్షర స్కూల్ దామోదర్, నాగేష్ మనివర్ధన్ రెడ్డి నాగలింగేశ్వర్ ,గాడి శేషు. వడ్డేమాన్, వెంకట్ నరసింహారావు, కృష్ణ దాస్, అజ్మతుల్లా. శారద శివకుమార్, గద్దం శ్రీకాంత్. దస్తగిరి బాయ్. గద్దం శీను యాదవ్ ,పండ్ల బుచ్చన్న,కాజా పాషా, నరసింహ, గాలి పంపు శీను. చికెన్ వెంకటన్న. కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## "బిజెపి గెలిస్తే రిజర్వేషన్లు రద్దు"

- సీపీఐ జిల్లా కార్యదర్శి కె. విజయ రాములు

**అమరచింత:** పార్లమెంటు ఎన్నికలలో బీజేపీని గెలిస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని సీపీఐ జిల్లా కార్యదర్శి కే. విజయ రాములు అన్నారు. సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో అమరచింత మండలంలోని సింగంపేటలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అమిత్ షా లు హిందూ ముస్లింల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. మహబూబ్ నగర్ పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిని గెలిపించి రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని, రిజర్వేషన్లను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అబ్రహం, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మల్లేష్, రవీందర్, సి .ఎన్ శెట్టి ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుతుబ్, గ్రామ నాయకులు కురుమన్న, నిసార్, శ్రీనివాసులు, బాలస్వామి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## చల్లాతోనే పాలమూరు అభివృద్ధి

- కాంగ్రెస్ మండల నాయకులు సాయిబాబా

**మదనాపురం :** మహబూబ్ నగర్ పార్లమెంట్ అభివృద్ధి కేవలం చల్లా వంశీచంద్ రెడ్డితోనే సాధ్యమని మండల కాంగ్రెస్ నాయకులు సాయి బాబా అన్నారు. సోమవారం మండ లంలోని అజ్జకోలు గ్రామంలో కాం గ్రెస్ అభ్యర్థి గెలుపుకోసం ఇంటి ంటి ప్రచారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీజేపీ ,బీఆర్ఎస్ ప్రభుత్వాలతో ప్రజలు చాలా విసిగిపోయారని సూచించారు. అనేక పథకాలతో జనాలను మభ్యపెట్టి కేవలం నాయకుల ఎదుగుదల కోసం ఆలోచించారని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ లను నమ్మొద్దన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపతి రెడ్డి,రాజిరెడ్డి, పరుశరామ్ రెడ్డి, జూరాల రాములు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మరికల్‌ను మున్సిపాలిటీగా మారుస్తాం

- మహబూబ్‌నగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా



**మరికల్ :** మరికల్ ప్రధాన రహదారిపై గల మరికల్ మండల కేంద్రాన్ని త్వరలోనే మున్సిపాలిటీగా ఏర్పాటుకై కృషి చేస్తామని మహబూబ్‌నగర్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ వంశీచంద్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ చౌరస్తాలో ప్రచారంలో భాగంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మరికల్ మండల కేంద్రంలో 449 లో గల నిరుపేదల భూములకు సంబంధించిన పట్టా పుస్తకాలను త్వరలోనే అధికారుల ద్వారా భూ బాధితులకు అందజేస్తామన్నారు. మరికల్ మండల కేంద్రంలో అధికార కాంగ్రెస్ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో మరికల్ పట్టణంలో 2000 మెజార్టీ ఓటుతో గెలిపించాలని ప్రజలను, రైతులను, యువకులను కోరారు. మరికల్ మండల కేంద్రంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, అందుకు ఎన్నికల అనంతరం మరికల్ మండల కేంద్రానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీని మంజూరు చేయిస్తానన్నారు. ప్రధాన రహదారిలో ఉన్న మరికల్ మండల కేంద్రానికి ఇంటర్, డిగ్రీ కాలేజీలను మంజూరుకు తన వంతు కృషి చేస్తానన్నారు. సర్వే నంబర్ 1 భూమిని గత ప్రభుత్వ ప్రజాప్రతినిధులు ఆర్టీసీ అధికారులకు అప్పగించడం సమంజసం కాదన్నారు. అభివృద్ధిని మార్చారని గుర్తు చేశారు. నారాయణపేట జిల్లా మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం శివకుమార్‌రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల క్షణమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి అయిన చల్లా వంశీచందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాదాసి కురువ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాఘవేంద్ర, జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి,ఓబీసీ జిల్లా అధ్యక్షులు గొల్ల కృష్ణయ్య, వెంకటరామరెడ్డి, మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెలగొంది వీరన్న, మహిళా సంఘం నాయకురాలు వినీతమ్మ, మరికల్ పట్టణ యూత్ అధ్యక్షులు కాటకొండ ఆంజనేయులు, మరికల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరీష్ కుమార్, నాయకులు గొల్ల రాజు, బాల్ రెడ్డి ,రాఘవేంద్ర, రామకృష్ణ, బొంత మొగులయ్య , జై మల్లయ్య, కేడీఆర్, కే నాగరాజు, 449 బాధితులు, బసాయపల్లి మల్లేష్, రాములు, మహమ్మద్, మహమ్మద్ అన్వర్, చెన్నయ్య, రాకొండ మాజీ సర్పంచ్ నరహరి, జనార్దన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## కాంగ్రెస్‌లో చేరిక



**పెబ్బేరు :** మండలంలోని కంచిరా వుపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ సుజాత తేజ వర్ధన్, తాజా మాజీ ఉపసర్పంచ్ భాస్కర్‌లతో పాటు జనంపల్లి ఎంపీటీసీ రాధాకృష్ణ , సింగిల్ విండో డైరెక్టర్ బాలరాజు, వార్డ్ మెంబర్ రాములతో పాటు రెండు గ్రామాలకు చెందిన 150 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వనపర్తి పట్టణంలోని నంది హిల్స్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో వీరికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, రంజిత్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ సాగర్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డిలాగా అబద్ధాలు చెప్పి ఓట్లు అడగను

- బీ ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్



**వనపర్తి :** అధికారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాగా అబద్ధాలు, మోసపూరిత హామీలు ఇచ్చి ఓట్లు అడగనని,నిజాలు మాత్రమే ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతానని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ భారాస అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. సోమవారం వనపర్తి లోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో మాదిగల రాజకీయ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదిగల ఆత్మగౌరవ సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీజేపీ కేంద్రంలో మళ్లీ అధికారంలోకి వస్తే, రాజ్యాంగం రద్దవుతుందన్నారు. తనను ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంత సమస్యలపై పార్లమెంటులో గలం విప్పి, దశా బ్దాలుగా నెలకొన్న అన్ని సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు.

**స్థానికేతరుడు మల్లు రవిని ఓడించాలి :మాజీ మంత్రి**

నాగర్ కర్నూల్ ప్రాంతంలో స్థానికేతరులు ఎంపీగా పోటీ చేస్తే ప్రజలు గెలిపించారని అన్నారు. ఖమ్మంకు చెందిన మల్లు అనంత రాములు, మల్లు రవిని రెండు సార్లు ఎంపీగా, నంది ఎల్లయ్యను ప్రజలు గెలిపించారని గుర్తు చేశారు. స్థానికుడు తుంగభద్ర, కృష్ణా నదుల మధ్య ఇసుకలో అక్షరాలు దిద్దిన విద్యావంతుడు, పేద ప్రజల కోసం ఉన్నత ఉద్యోగాన్ని వదిలిన ప్రవీణ్ కుమార్‌ను కుల, మతలకు అతీతంగా ఎంపీగా గెలిపించాలని కోరారు. మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గురుకులాలను దేశంలో ఎక్కడా లేని విధంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించి లక్షలాదిమంది ఉన్నతంగా తీర్చిదిద్దిన వ్యక్తి ప్రవీణ్ కుమార్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరుపై ఉందన్నారు. సందర్భంగా పలువురు బీఎస్పీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సభలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ రంగినేని అభిలాష్ రావు, మాదిగ ఐక్య వేదిక నాయకులు నాయకులు మంగి విజయ్,గోవర్ధన్, గాయకుడు గిద్దె రామనరసయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
మంగళవారం | మే 07, 2024 | www.navatelangana.com

## రోడ్ షోలో ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**నవతెలంగాణ-కోడేరు**



ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. కోడేరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం స్థానిక బస్టాండ్ లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రజలను మభ్య పెట్టేందుకే వాగ్దానాలు ఇచ్చారని ఆరు గ్యారెంటీలలో ఒక్క గ్యారెంటీ నెరవేర్చ లేదన్నారు. మహిళలకు ఇస్తామన్న 2500 వృద్ధులకు ఇస్తామన్న 4వేల పెన్షన్, ఇందిరమ్మ ఇండ్లు తులం బంగారు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు.కార్యక్రమంలో పార్లమెంట్ ఇంచార్జ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సూర్య రాజశేఖర్ గౌడ్, సీనియర్ నాయకులు రఘు వర్ధన్ రెడ్డి కొండ బంగారయ్య లక్ష్మయ్య ఎంపీపీ కొండ రాధా సుధాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు

## కాంగ్రెస్ గెలుపు కోసం కష్టపడి పని చేయాలి

**నవతెలంగాణ-ఊరుకొండ**

కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సైనికుడిల కష్టపడి పనిచేసి కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విజయుడు పిలుపునిచ్చారు.ఆదివారం ఊరుకొండ మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా బడుగు బలహీన వర్గాల కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటు వేసి గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు కచ్చితంగా నెరవేరుస్తుందని ఆయన అన్నారు. పేదల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మద్దతుగా మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్ల వంశీచంద్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఆరీఫ్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ యాదయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేష్, కృష్ణయ్య,గణేష్, భాస్కర్, ఆది, చందు, గోపాల్, సంగప్ప గౌడ్, వెంకటేష్, వెంకటయ్య, సాయిలు, బంటీ, పరశురాములు, దయాకర్, భాస్కర్, కాంగ్రెస్ యువ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## దొడ్ల సాయి సంగీతకు ఘన సత్కారం

**నవతెలంగాణ- నాగర్ కర్నూల్ రూరల్**

గత నెల(ఏప్రిల్ 24 - 27 వరకు) దుబాయ్ లో జరిగిన 21వ ఏషియన్ ఛాంపియన్‌షిప్ 400 రిలేలో గోల్డ్ మెడల్ సాధించిన కానిస్టేబుల్ (308) శ్యాంసుందర్ కూతురు దొడ్ల సాయి సంగీతను జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఘనంగా సత్కరించారు. వివరాల్లోకి.. నాగర్ కర్నూల్ జిల్లాలో కంట్రోల్ రూమ్ నందు కానిస్టేబుల్ గా పని చేస్తున్న 98వ బ్యాచ్ కి చెందిన శ్యాంసుందర్ కానిస్టేబుల్ (308), కూతురు దొడ్ల సాయి సంగీత గోల్డ్ మెడల్ సాధించినందుకు జిల్లా ఎస్పీ సోమవారం ఘనంగా సత్కరించారు.అలాగే సాయి సంగీత తండ్రి శ్యాంసుందర్, కోచ్‌రానా మల్లేష్ లను కూడా శాలువాలతో సత్కరించారు.కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్ రామేశ్వర్, డిసిఆర్బి డిఎస్పి సత్యనారాయణ, ఎస్పీ సీసీ బాలరాజు, ఏవో కృష్ణయ్య, ఆర్ఎస్ఐ గౌస్ పాషా, ఎస్బి ఎఎస్ఐ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## నేడు సీపీఐ(ఎం) సమావేశం

**ఉప్పునుంతల :** ఉప్పునుంతల మండలం సీపీఐ(ఎం) పార్టీ జనరల్ బాడి సమావేశం మండల కేంద్రంలో జరిగే ఉదయం 10 గంటలకు ఉంటుందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతల నాగరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశానికి అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వి. పర్వతాలు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎల్. దేశ్యానాయక్ హాజరు అవతున్నారు.కావున శాఖ కార్యదర్శిలు,పార్టీ సభ్యులు, ప్రజాసంఘాల భాధ్యులు సానుభూతి పరులు తరలి రావాలని కోరారు

## కాంగ్రెస్ కు ఓటు వేసి మోసపోవద్దు : మర్రి

**నవతెలంగాణ బిజినేపల్లి**



అధికారం వచ్చి నాలుగు నెలలైనా ఒక్క హామీ కూడా నెరవేర్చలేని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మళ్లీ మోసపోవద్దని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజినపల్లి మండలంలో గుడ్డ నర్వ ఖానాపూర్ నంది వడ్డేమాన్ పోలేపల్లి సర్కార్ పేట గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పులిందర్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి సురభి శేఖర్ రావు గుడ్ల నర్వ మాజీ సర్పంచులు సురభి మహేష్ రావు మల్లికార్జున నాయక్ లేట్ల అశోక్ వట్టెం చెన్నయ్య వినయ్ రావు మీడియా ఇంచార్జి కొడిదల సురేష్ గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలిస్తే కష్టాలు తప్పవు

**నవ తెలంగాణ - వంగూరు**



కాంగ్రెస్ గెలిస్తే కష్టాలు తప్పవు, పేదలు బాగుపడాలంటే ఆర్ఎస్ ప్రవీణ్ ను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ చదువు కున్న సంఘసంస్కర్త కలిగిన జ్ఞాని ఆయన ప్రోత్సలం తోనే గురు కులాలకు వన్నెతెచ్చిన మహాను భావుడు ఆర్ఎస్ ప్రవీణ్ అని అన్నారు. ఆచార కార్యక్రమంలో భాగంగా వంగూ రు మండల కేంద్రాన్ని సందర్శించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెసుకు ఓటు వేస్తే రైతుల నడ్డి విరిగినట్లేనని ఆయన అన్నారు. క్రింది స్థాయి నుండి కష్టసుఖాలు తెలిసిన నన్ను పార్లమెంటుకు పంపినట్లయితే పేదల తరుపున తన గలాన్ని ఇప్పుతానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు గణేష్ రావు, నరేందర్ రావు ,అంకు సురేందర్, ఎల్లా గౌడ్, జంగయ్య ,స్కైలాబ్ సత్యం ,టిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## 'నిబద్ధతతో పనులు చేసే వారికి ప్రమోషన్స్ '

**వంగూరు :** నీబద్ధతతో బాధ్యతయుతంగా సమయపాలన పాటిస్తూ వీధులు నిర్వహిస్తే ప్రమోషన్స్ వాటంత అవే వస్తాయని జిల్లా వైద్య అధికారి సుధాకర్ లాల్ అన్నారు. సోమవారం వంగూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వంగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న 10 మంది కాంట్రాక్టు ఉద్యోగులు పర్మనెంట్ కావడం చాలా సంతోషకరమని అభినందించారు .ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వంగూరులో కాంట్రాక్టు ఉద్యోగులు నర్సింగ్ ఆఫీసర్ లు అమల, సంగీత, మంజుల, శిరీష, కల్పన, ఫార్మాసిస్ట్ క్రిష్ణ కుమార్, హెల్త్ అసిస్టెంట్ మేషక్, ల్యాబ్ టెక్నీషియన్ శశి కుమార్, ఏఎన్ఎం లు అనిత, శోభ రెగ్యులర్ ఉద్యోగాలు పొందిన సందర్భంగా వారికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వంగూరు తరపున సన్మానం చేయడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖా అధికారి డాక్టర్ సుధాకర్ లాల్ హాజరై అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఒ నాగర్ కర్నూల్ డాక్టర్ వెంకటదాస్ కల్వకుర్తి డిప్యూటీ డిఎంహెచ్ ఒ డాక్టర్ భీమా నాయక్ , వంగూరు వైద్యాధికారి డాక్టర్ శ్రుతి ,సిహెచ్ఒ లు సుధాకర్ శ్రీనివాస్,డీపీఎంఒ వేంకటయ్య హెల్త్ ఎడ్యుకేటర్ నటరాజ్, సబ్ యూనిట్ ఆఫీసర్ డాక్యానాయక్, సూపర్ వైజర్ ప్రమోద్ కుమార్, ఫార్మాసిస్ట్ రాజశేఖర్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు సిబ్బంది యాదయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రజాల అర్థం శ్రీనివాసులకు నివాళి

**కొల్లాపూర్ :** మండల పరిధిలోని ఎన్నబెట్ల గ్రామవాసి పట్టణంలో స్థిర నివాసి అర్థం శ్రీనివాసులు శెట్టి వ్యాపారగా పనిచేస్తూ పట్టణంలో పాఠశాలల్లో తన ఇంద్రజాలంతో ప్రదర్శనలు ఇస్తూ విద్యార్థులను ప్రజలను ఆకట్టుకునేవారు శనివారం అకాల మరణం చెందడంతో సోమవారం శ్రీ లక్ష్మీ ఫౌండేషన్ చైర్మన్ కట్ట శ్రీనివాసులు ఆధ్వర్యంలో పలువురు పట్టణ నాయకులు తన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సేవ చేస్తూ తన వ్యాపారాన్ని చూసుకుంటూ విద్యార్థులకు తన కళను ప్రదర్శిస్తూ అకాల మరణం చెందడం బాధాకరమైన విషయమని కుటుంబీకులు మనో ధైర్యంతో ఉండాలని కోరారఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుండ్రెడ్డి నరేందర్ రెడ్డి ఎన్మనబెట్ల గ్రామవాసులు అలంపూర్ సురేంద్రరావు. భాస్కర్ గౌడ్ నాంచారి గౌడ్ క్లాస్మేట్ క్లబ్ అధ్యక్షుడు శంకర్ గౌడ్. రాయుడు. రాముశెట్టి భీమయ్య సారుశ్రీ లక్ష్మీ ఫౌండేషన్ చైర్మన్ కట్టా శ్రీనివాస్ ముదిరాజ్ రాష్ట్ర నాయకులు. టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.


# ఈవీఎం యంత్రాలను కలెక్టర్ పరిశీలన

**నవతెలంగాణ -కల్వకుర్తి**

పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఈవీఎం యంత్రాలను జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ సోమవారం కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరిశీలించారు. అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి స్ట్రాంగ్ రూములో ఉన్న కమిషనింగ్ ప్రక్రియను ఆయన నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బందితో ఆయన మాట్లాడారు ఈనెల 13న జరగనున్న పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహిం చేందుకు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేయా లని సూచించారు. బ్యాలెట్ యూనిట్లు, వివి ప్యాట్లలో బ్యాలెట్ పేపర్, అభ్యర్థులకు అభ్యర్థులకు కేటాయించిన గుర్తులను అమరుస్తున్న తీరును ఆయన పరిశీలించారు. కమిషన్ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలని ఆయన సూచించారు, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తూచా తప్పకుండా అధికారులు పాటించాలని ఆయన కోరారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసినే ఫెసిలిటేషన్ కేంద్రం లో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం పిఒ, ఓపిఒలకు ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని పోలింగ్ కేంద్రంలో నిర్వహించే విధులపై సిబ్బందికి సూచనలు సలహాలు అందజేశారు. పోలింగ్ రోజు ఉదయం 5:30 నుంచి మాక్ పోలింగ్ నిర్వహించాలని కోరారు. పోలింగ్ సందర్భంగా ఎన్నికల సిబ్బంది ఎలాంటి పొరపాట్లు చేయకూడదని కోరారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్న అదనపు కలెక్టర్ కె సీతారామారావు

**నవతెలంగాణ- కందనూలు**



జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ కే. సీతారామారావు సోమవారం ఓటు హక్కు వినియోగించుకున్నారు.2024 లోక్ సభ ఎన్నికల్లో భాగంగా నాగర్ కర్నూల్ ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది ఫెసిలిటేషన్ కేంద్రాల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన అన్నారు వేలుకు సిరా చుక్క చూపిస్తూ ప్రజలంతా తమ అమూల్యమైన ఓటు ను వినియోగించుకోవాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ జిల్లాలో 100 శాతం ఓటింగ్ లక్ష్యంతో ముందుకు వెళ్లాలని అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతున్న ఎన్నికల్లో పౌరులు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

## లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడిద్దాం: సీపీఐ(ఎం)

**నవతెలంగాణ- పెంట్లవెల్లి**



పెంట్లవెల్లి మండల కేంద్రంలో సోమవారం సీపీఐ(ఎం) పార్టీ ముద్రించిన బిజెపి బందిఖాన నుండి దేశాన్ని విముక్తి చేద్దాం అనే పుస్తకాన్ని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్ ,హనుమంతు, శ్రీనివాసులు, తిమ్మస్వామి ,రాజు ఆదిలక్ష్మి ,లక్ష్మయ్య ,ప్రమీల, గోవిందమ్మ అన్నారు. సోమవారం పెంట్లవెల్లి గ్రంథాలయం దగ్గర పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డి ఈశ్వర్ మాట్లాడుతూ బీజేపీ పాలనలో మాటల మూటలు తప్ప చిటకాంత చేతలు కూడా జరగలేదని యువతకు కొలువులు ఇవ్వలేదని మరియు ప్రతి ఏటా ఇస్తామన్నా రెండు కోట్ల కొలువులు ఇవ్వలేదు కానీ ఇంటింటికి అయోధ్య అక్షింతలు మాత్రం పంపించారు. అభివృద్ధిలో ఇతర దేశాలు పోటీ పడుతుంటే ధరల పెరుగుదలలో పోటీపడే స్థితికి మన దేశాన్ని దిగజార్చారు అని ఆయన అన్నారు. వ్యవసాయం పరిశ్రమలు దెబ్బతిన్నాయని నిరుద్యోగం పెరిగిందని ధరలు రెండు మూడు వందల శాతం పెంచి పేద మధ్యతరగతి జీవికి బ్రతకడం కష్టంగా మార్చారు విద్య వైద్యం కార్పొరేట్లకు వదలడంతో సామాన్యుని బతుకు భారమైందని దళిత బడుగు మహిళలు మైనారిటీలపై దాడులు పెరిగాయని వారి సంక్షేమం మర్చిపోయారని ఆయన అన్నారు. రాజ్యాంగ సంస్థలే ఆయుధాలుగా రాజకీయ దాడులు చేస్తున్నారని రాజ్యాంగాన్ని రద్దు చేస్తున్నారని దోపిడిదారులకు సద్దులు పోసే పని చస్తున్నారని మతం ముసుగును తొడుక్కొని మతోన్మాదాన్ని పెంచి బాగోద్వేగాలతో పక్కదారి పట్టించే పని బిజెపి చేస్తుందని ఆయన అన్నారు. పేదరికం తగ్గితే బియ్యం పంపించాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని బిజెపి ప్రభుత్వాన్ని విమర్శించారు. ఆకలి సూచీలో 125 దేశాలతో పోలిస్తే మనం 111 వ స్థానంలో ఉన్నామన్నారు. అన్ని వ్యవస్థలను ఆగం చేసిన బీజేపీని ఓడిద్దామని ప్రజా వ్యతిరేక మోడీ పాలనకు చలన గీతం పాడాలని భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు.

# మల్లు రవిని గెలిపించండి : సీపీఐ(ఎం)

**నవతెలంగాణ -కొల్లాపూర్ రూరల్**



కొల్లాపూర్ రూరల్‌లో..

పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. కొల్లాపూర్ మండల కేంద్రంలో సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జనరల్ బాడీ సమావేశం ఎండి సలీం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు హాజరయ్యారు.ఈ సందర్భంగా పర్వతాలు, కొల్లాపూర్ మండల కార్యదర్శి బి శివ వర్మ మాట్లాడుతూ మతతత్వ బీజేపీ,టిఆర్ఎస్ పార్టీలను ఓడించి ఇండియా కూటమి అభ్యర్థి మల్లు రవి ని గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని కాంగ్రెస్తో కలిసి సీపీఐ(ఎం) ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బాలపీర్, సేవ్య నాయక్,జల్లాపురం సురేందర్, సాయి ప్రసాద్, భాష, సత్యం, కార్తీక్, సంజీవ్, మల్లేష్ వెంకటేష్ పాల్గొన్నారు.

**వంగూరు :** పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని గెలిపించాలని సోమవారం వంగూరు మండలంలో ని తిరుమలగిరి, తిప్పారెడ్డిపల్లి,, నిజాంబాద్, గాజర, ఉమ్మాపూర్, ఉప్పలపహాడ్, మచినేనిపల్లి, వెంకటాపూర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ రోడ్ షో ప్రచారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారానికి మద్దతుగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింత ఆంజనేయులు మండల కార్యదర్శి బాలస్వామి మండల కమిటీ సభ్యులు శివరాములు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ త్వరలోనే రైతు బంధు ఆగస్టులో రెండు లక్షలు ఏకకాలంలో రుణమాఫీ చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి పూనుకున్నాడని తెలిపారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ మల్లు రవి ని గెలిపించినట్లయితే మరింత అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు .కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

**కందనూలు :** రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సోమవారం సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు లాల్కోట వెంకటా చారి ముఖ్య అతిథులుగా పాల్గొని రాష్ట్రంలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నాగర్‌కర్నూల్ పార్లమెంటరీ ఎన్నికల వర్గంలో పోటీ చేయనున్న మల్లురవిని గెలిపించడానికి హస్తం గుర్తుపై ఓటు వేయవలసిందిగా నాగర్ కర్నూల్ జిల్లా విశ్వబ్రాహ్మణుల అందరిని కోరారు. సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు లాలుకోట, వెంకటాచారి సంఘం సీనియర్ ఉపాధ్యక్షులు ఈరోజు చంద్రమౌళి పాండు చారి జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు నాగరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి కొండోచ్చు రవీంద్ర చారి రమాకాంత్ మన్యం చారి కార్యకర్తలు పాల్గొన్నారు


## మల్లురవికి వికలాంగుల సంఘాల మద్దతు.!

**నవతెలంగాణ- నాగర్ కర్నూల్ రూరల్**

నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి తెలంగాణ వికలాంగుల సంఘాల జేఏసీ కన్వీనర్ డాక్టర్ నారా నాగేశ్వరరావు సంపూర్ణ మద్దతు తెలిపారు. సోమవారం ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి స్వగృహంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో వికలాంగుల జనాభా 20 లక్షలు ఉంటుందని, కుటుంబాలతో కలుపుకుంటే 50 లక్షల ఓటు బ్యాంకు ఉందని చెప్పారు. రాష్ట్రంలో ఒక్కొక్క పార్లమెంటు నియోజకవర్గం లో సుమారు 35-40 వేల వరకు వికలాంగుల ఓటు బ్యాంకు ఉందని, ఇది అభ్యర్థి గెలుపోటములను నిర్ణయిస్తుందని చెప్పారు.వికలాంగ సంఘాలకు, స్వచ్ఛంద సంస్థలకు, వృద్ధులు ట్రాన్స్ జెండర్స్, ఉద్యోగులు, వికలాంగ కుటుంబాలు మే 13 న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గారికి అండగా నిలవాలని పత్రిక ముఖంగా విజ్ఞప్తి చేశారు. ఈ పత్రికా సమావేశంలో వికలాంగుల సంఘాల జేఏసీ కన్వీనర్ డాక్టర్ నారా నాగేశ్వరరావు, ఫ్రెండ్లీ ఎన్విరాన్మెంట్ ఫర్ ది డిజేబుల్డ్ చైర్మన్ సిహెచ్ నాగభూషణం, అఖిల భారత దివ్యాంగుల ఐక్యవేదిక అధ్యక్షులు పల్లెబోయిన సుధాకర్ వర్మ, ఏ బీంసాగర్ జి రామ్ తదితరులు పాల్గొన్నారు.

## పాలెం డిగ్రీ కళాశాలలో దోస్త్(అడ్మిషన్) ప్రక్రియ ప్రారంభం

**నవతెలంగాణ -బిజినేపల్లి**



నాగర్ కర్నూల్ జిల్లాలోనే త్వరలో అటానమస్ సాధించనున్న ఏకైక కళాశాలలి డాక్టర్ ఎస్ విద్యా రాణి ప్రిన్సిపల్, శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, పాలెం అన్నారు.మండలం పాలెం లో గల శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డిగ్రీలో చేరేందుకు దోస్త్ (అడ్మిషన్) ప్రక్రియ ప్రారంభం అయినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ విద్యా రాణి సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా లో త్వరలోనే అటానమస్ (స్వయంప్రతిపత్తి) కాబోతున్న మొట్టమొదటి కళాశాల అని మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో రెండవ కళాశాల అని తెలిపారు. కళాశాలలో నిర్వహిస్తున్న వివిధ కోర్సులలో ప్రవేశం పొందడానికి ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. దోస్త్ మొదటి ఫేస్ అప్లికేషన్లు మే 25 వరకు గడువు ఉన్నదని వారు తెలిపారు.

# ఎమ్మెల్యే కసిరెడ్డి వాహనానికి ప్రమాదం

- హెయిర్ బెలూన్ ఓపెన్ కావడంతో తప్పిన ప్రాణాపాయం
- ఈ ప్రమాదంలో ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు

**నవతెలంగాణ -కల్వకుర్తి**



నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వివాహనం ప్రమాదానికి గురి అయింది. ప్రమాద సమయంలో కారులో హెయిర్ బెలూన్స్ ఓపెన్ కావడంతో ఎమ్మెల్యేకు ప్రాణాప్రాయం తప్పింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తలకొండపల్లి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన నరేష్, పరిష రాములు అనే వ్యక్తులు మోటార్ సైకిల్ పై వస్తుండగా వెలిజాల గ్రామంలో ఎన్నికల ప్రచారం ముగించుకొని వెళుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి వాహనాన్ని ఢీకొట్టడంతో నరేష్ 28 అక్కడికక్కడే మృతి చెందాడు. పరుశురామ్ లోనే వ్యక్తి తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఎమ్మెల్యే వాహనం రోడ్డు నుంచి దాదాపు 20 మీటర్ల దూరం వెళ్లి చెట్టును ఢీ కొట్టింది. ప్రమాద సమయంలో కారులో నలుగురు వ్యక్తులు ఉన్నట్లు సమాచారం. ఈ ప్రమాదంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్వల్పంగా గాయపడ్డాడు. అయనను వెంటనే కల్వకుర్తి పట్టణంలోని మహిత హాస్పిటల్ కి తరలించి ప్రథమ చికిత్స చేసిన అనంతరం హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు.హెయిర్ బెలూన్స్ ఓపెన్ కావడంతో ఎమ్మెల్యేకు ప్రాణాపాయం తప్పింది ప్రమాదం జరిగిన సమయంలో కారులో ఉన్న హెయిర్ బెలూన్స్ మొత్తం ఓపెన్ కావడంతో ఎమ్మెల్యేకు ప్రాణా పాయం తప్పిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

## మల్లు రవిని గెలిపించండి : సీపీఐ(ఎం)

**నవతెలంగాణ-కోడేరు**



ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో నాగర్ కర్నూల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవిని అధిక మెజారిటీతో గెలిపించాలని సీపీఐ(ఎం) నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి వి పర్వతాలు పిలుపునిచ్చారు. కోడేరు మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) పార్టీ కార్యాల యంలో మండల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ గతంలో ఇచ్చిన ఎన్నికలలో ఏ ఒక్క వాగ్దానాన్ని అమలు చేయలేదని ఎన్నికల వాగ్దానాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని పర్వతాలు ఆరోపించారు. ప్రజా స్వామ్యాన్ని కాలరాయడంతో పాటు పౌర హక్కులను అంచవేస్తుందని మతసామరస్యాన్ని విచ్ఛిన్నం చేసి రాజకీయాలను మతాన్ని కలుషితం చేసి పేద ప్రజల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి పి నరసింహ,మండల కమిటీ సభ్యులు రమేష్, ఈశ్వర్, ఎండి మాలిక్, హాయ్ ఆ గ్రామాల శాఖ కార్యదర్శులు శివ శంకర్ వరప్రసాద్ మరాటి వెంకటయ్య వీ రాజేష్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య ,ఎస్ నరసింహ జే .నరసింహ, బాలయ్య కార్తీక్ పాల్గొన్నారు.

## పేదల ఆపద్బాంధవుడు అనిల్ రెడ్డి..

**నవతెలంగాణ - ఊరుకొండ**

ఊరుకొండ మండలంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ తన వంతు సహాయ సహకారాలు అందించి అండగా నిలబడుతున్న పేద ప్రజల ఆపద్బాంధవుడు తలసాని అనిల్ రెడ్డి అని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. సోమవారం ఊరుకొండ మండల పరిధిలోని తిమ్మన్నపల్లి గ్రామానికి చెందిన బండారు సాయమ్మ(50) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు. జననేత జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షణ సహాయం కింద 5వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో జగదీష్, రాజు ఉప సర్పంచ్, శ్యామ్, ఆఫీస్, బాలకృష్ణ, జంగయ్య, ఆంజనేయులు, శేఖర్, నరసింహ, వెంకటయ్య, మహేష్, కృష్ణయ్య, రమేష్, నరసింహ, శ్రీను, లక్ష్మయ్య, రమేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**నవతెలంగాణ - ఊరుకొండ**

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని.. బడుగు బలహీన వర్గాల పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి లు అన్నారు. సోమవారం మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఊరుకొండ మండల పరిధిలోని రాచాల పల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఉపాధి కూలీలు పనిచేస్తున్న ప్రదేశానికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజల కోసం పాటుపడే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మన ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ప్రచారం కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉపాధి కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## చురుకుగా సాగుతున్న వరి కొనుగోలు

**నవతెలంగాణ- తెలకపల్లి**

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పండించిన వరి ధాన్యాన్ని చురుకుగా విక్రయిస్తున్నారని ఏపీఎం నిరంజన్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని తెలకపల్లి, పెద్దూరు, గట్టునెల్లికుదురు గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు జరుగుతున్నాయని ఇప్పటివరకు 384 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు వారు తెలిపారు వడ్లు మొదటి ఏ గ్రేడు క్వింటాల్కు 2203 రూపాయలు, సాధారణ గ్రేడు 2183 రూపాయలు ఒక క్వింటాలుకు ధర ఉంటుందని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు వచ్చేటప్పుడు భూమి పట్టా పాస్ పుస్తకం,ఆధార్ కార్డు మరియు బ్యాంకు అకౌంట్ పాస్ పుస్తకం మరియు ఏఈఓ ధ్రువీకరణ పత్రం వంటివి తీసుకొని రావాలని సూచించారు. వీటి ద్వారా ట్యాబ్ యందు నమోదు చేయబడుతుంది కాబట్టి నేరుగా రైతు యొక్క బ్యాంకు ఖాతాకు జమ చేయబడుతుంది కావున అందరూ రైతులు సకాలంలో అమ్మటానికి ఐకెపి కేంద్రాలు 1)పెద్దూరు 2) గట్టునెల్లికుదురు.3) గట్టు రాయిపాగుల. 4)గౌతంపెల్లి. 5)తెలకపల్లి 6)కారువంగా 7)నడిగడ్డ ఏడు సెంటర్లు ఐకెపి ద్వారా నిర్వహిస్తున్నారని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం నిరంజన్, సీసీలు నరసింహ, నిరంజన్, వివో ఏలు అర్షత బేగం, భార్గవి, శ్రీనిధి, హమాలీ లీడర్లు కృష్ణయ్య చిన్నయ్య, అబ్బాస్ రైతులు పాల్గొన్నారు.

# మోడీ, అమిత్ షాలు రాజ్యాంగాన్ని రద్దు చేయాలని కుట్ర

- తెలంగాణ రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్, జోగులాంబ గద్వాల జిల్లా జోనల్ స్వేరో అధ్యక్షుడు గిద్ద విజయ్‌కుమార్

**నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హెూం శాఖ మంత్రి అమిత్ షాలు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కుట్రలు చేస్తున్నారని తెలంగాణ ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ అన్నారు. అందుకే 400 పార్లమెంట్ స్థానాలు కావాలని అంటున్నారని ఆయన తెలిపారు. 2014 పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీ నరేంద్ర మోడీ అమలు చేయలేదని ఆయన విరుచుకుపడ్డారు. కల్వకుర్తి పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన బిజెపి ప్రభుత్వ తీరుపై నిప్పులు చేరిగారు. ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ ల ఆదేశాలను నరేంద్ర మోడీ తూచా తప్పకుండా అమలు చేస్తున్నారని అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఏడాదికి లక్ష ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదని విమర్శించారు.10 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏనాడైనా ఎస్సీ వర్గీకరణ గురించి మాట్లాడిన అంటూ ప్రశ్నించారు.నాయకుల ట్రాప్ లో పడి మందకృష్ణ మాదిగ మాదిగలను మోసం చేస్తున్నాడని అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిని వారి మెజార్టీతో గెలిపించాలని కోరారు. దేశంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణ పై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. విలేకరుల సమావేశంలో ఆనంద్ కుమార్,రమేష్‌నాయక్ తదితరులున్నారు.

**నాగర్ కర్నూల్ రూరల్ :** స్వేరో అంటే సమాజ మార్పు కోరేదని, స్వేరోస్ అనే పదాన్ని సృష్టించింది డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని, ప్రపంచంలోకెల్లా స్వేరోస్ 14వ స్వచ్ఛంద సంస్థగా గుర్తింపు పొందిందని జోగులాంబ గద్వాల జిల్లా జోనల్ స్వేరో అధ్యక్షుడు గిద్ద విజయ్ కుమార్ తెలిపారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు స్వేరోస్ నెట్వర్క్ సంస్థ అండగా ఉండడమే గాక, ప్రాణ త్యాగానికైనా సిద్ధంగా ఉంటుందని చెప్పారు. ఆదివారం ఒక పత్రికలో, ఆర్ఎస్పీకి స్వేరోస్ నెట్వర్క్ సంస్థ మద్దతు తెలపలేదని ప్రజలకు చెప్పిన తప్పుడు ప్రచారాన్ని కొట్టి పారేశారు. విజయ్ స్వేరో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల, వెనకబడిన తరగతుల సామాజిక పేద బిడ్డల కోసం తన వంతు ఏమి చేయాలో ఆలోచించి, స్వేరో అనే పదాన్ని సృష్టించి దాని ద్వారా అక్షరం ఆర్థికం ఆరోగ్యం పొందాలని, ఆలోచన చేసిన గొప్ప వ్యక్తి, జ్ఞానవంతుడు నవయుగ అంబేద్కర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని కొనియాడారు. స్వేరోస్ నెట్వర్క్ ఎంతో మంది పేద విద్యార్థులను డాక్టర్లుగా ఇంజనీర్లుగా సైంటిస్టులుగా పైలెట్లుగా గొప్ప గొప్ప యూనివర్సిటీ లో చదవడానికి, సైన్సు తెలుసుకొని ఉన్నత శిఖరాలు చేరుకొని రాజ్యాంగ ఫలాలను అనుభవిస్తూ, పే బ్యాక్ టు ద సొసైటీ ని గౌరవిస్తూ ఒక పెద్ద కుటుంబాన్ని స్థాపించిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు రుణపడి ఉందని, ఏమైనా ఆపద వస్తే ప్రాణ త్యాగానికి నెట్వర్క్ సంస్థ ముందుగా నిలబడుతుందని చెప్పారు. ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలోని మారుమూల గ్రామాలలో స్వేరోస్ నాయకులు ముమ్మరంగా ప్రచారం చేస్తూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు కోసం రాత్రి పగలు కష్టపడుతున్నారని తెలిపారు. ఎవరైనా ఏ ఆధారాలు లేకుండా ముస్ముందు తప్పుడు ప్రచారాలు చేస్తే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. గతంలో తప్పుగా ప్రచారం చేసిన పత్రిక మిత్రులు తమ వార్తను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా స్వేరోస్ నెట్వర్క్ అధ్యక్షులు బండమీది కృష్ణ, గడ్డంపల్లి గ్రామ స్వేరో సర్కిల్ కమాండర్ మల్లేష్ స్వేరో, శివశంకర్ స్వేరో, సదానందం స్వేరో కో కన్వీనర్ (పి పి ఎల్), స్టూడెంట్ యూనియన్ కోకన్వీనర్ సురేష్ స్వేరో, ఆర్గనైజ్ సెక్రటరీ సురేష్ వేరో, లలిత రాణి స్వేరో (పి పి ఎల్) మహిళా కో కన్వీనర్ కమిటీ, గడప రాజు స్వేరో కో కన్వీనర్, గద్దల నాగరాజు స్వేరో, పాండు స్వేరో, రత్నకుమారిస్ వేరో, యాదమ్మ స్వరూ, విజయభాస్కర్ స్వేరో, సంపత్ స్వేరో, స్వేరో రాష్ట్ర నాయకులు గ్రామ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నవ తెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట-గద్వాల
మంగళవారం | మే 07, 2024 | www.navatelangana.com

## ఓ.పీ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్

• డాక్టర్ కిషోర్ కుమార్

**నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల**

రోగులు తమ చరవాణిలో అబా యాప్‌ను డౌన్ లోడ్ చేసుకుని ఓపీ రిజిస్ట్రేషన్ ను సులువుగా చేసుకోవచ్చని గద్వాల జిల్లా ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రోగులు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చినప్పుడు ఓపీ రిజిస్ట్రేషన్ కోసం క్యూలో నిలుచునే అవసరం లేకుండా ఈ యాప్ డౌన్ లోడ్ చేసుకుని క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసుకుని సంబంధిత వైద్యులతో చికిత్స పొందేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. యాప్ డౌన్ లోడ్ చేసుకున్నాక చరవాణిలో ఆధార్ సంఖ్యతో రిజిస్టర్ అవ్వాలన్నారు. దీంతో వారికి ఒక యూనిక్ అభా సంఖ్య వస్తుందని, అబా సంఖ్యతో తిరిగి ఆప్‌లో లాగిన్ అయి క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే వెంటనే ఒక టోకెన్ నెంబర్ వస్తుందని అన్నారు. ఈ టోకెన్ నెంబర్ ను ఆసుపత్రిలోని ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్లో చెబితే సంబంధిత డాక్టర్ వద్దకు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అఖిలపక్ష కమిటీ ఆందోళన



**జోగులాంబ గద్వాల :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలోని పెద్దవాగు పై నిర్మించిన వంతెనను త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని, అయిజ పులికల్ రహదారి మరమ్మతులు చేయాలని అయిజ అఖిలపక్ష కమిటీ నాయకులు సోమవారం గద్వాలలోని కలెక్టరేట్ కార్యాలయంలో ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం కార్యాలయ ఏవో భద్రప్పకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష కమిటీ నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు మాట్లాడుతూ రెండు సంవత్స రాలుగా బ్రిడ్జి నిర్మాణం కొనసాగుతుందని, దీంతో పట్టణ ప్రజలతో పాటు గద్వాల, కర్నూలు, రాయచూరు తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు పలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అదేవిధంగా అయిజా, పులికల్ రోడ్డును మరమ్మతుల పేరా పట్టించుకోకపోవడంతో ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి అయిజ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయడంతో పాటు అయిజ - పులికల్ రోడ్డు పనులు త్వరగా పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, ఎమ్మార్పీఎస్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## చల్లా వంశీచంద్‌రెడ్డిని గెలిపించుకుందాం

• మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి



**ఊట్కూర్ :** కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించుకుందాం అని మక్తల్ నియోజవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం మండలంలోని నాగిరెడ్డిపల్లి , మల్లే పల్లి గ్రామాలలో జరిగిన కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని గెలుపునకు కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల పనిచేయాలని అన్నారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కొనసాగించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని గెలిపించడంతో పాటు దేశంలో రాహుల్ గాంధీ ని ప్రధాని చేసేలా ప్రతి కార్యకర్త కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , పార్లమెంట్ మండల ఇన్‌చార్జీ బాలకృష్ణారెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి , దుర్గం శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ మణెమ్మ , ఊట్కూర్ గ్రామ మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి , పీఏసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి , పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఎల్కోటి నారాయణరెడ్డి , ఎల్కోటి జనార్దన్ రెడ్డి , నాగిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు గోవింద్ గౌడ్, ఓ బ్లా పూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్‌గౌడ్‌లతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి.. దేవరి మల్లప్ప



**మక్తల్/నర్వ :** తెలంగాణ ఉద్యమ నాయకుడు, తెలంగాణ ట్రేడ్ యూనియన్ మాజీ అధ్యక్షులు దేవరి మల్లప్ప కాంగ్రెస్ పార్టీ విధానాలు నచ్చి సోమవారం ఎమ్మెల్యే నివాసంలో మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, విధి విధానాలకు ఆకర్షితులై పార్టీలో చేరేందుకు నిర్ణయం తీసుకొని సోమవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి , మాజీ కార్పొరేషన్ చైర్మన్లు బాద్మిని శివకుమార్,గట్టు తిమ్మప్ప, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జలంధర్‌రెడ్డి,బాలకృష్ణ రెడ్డి, గోపాలరెడ్డి, ఏ.రవికుమార్, చెన్నయ్య సాగర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకుల ప్రచారం



**కిష్టా :** యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండలంలోని కున్సీ గ్రామంలో సోమవారం ఇంటిం టికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మక్తల్ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తులసి రాజు హాజరై గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారం టీలపై వివరించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు చేసిన ఫలితంగా మహబూబ్ నగర్ పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీకి అధిక సంఖ్యలో ఓట్లు వేసి మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి చెల్లా వంశీ చందర్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పల్లె సురేష్ కోరారు. ఈ కార్యక్రమంలో మక్తల్ పట్టణ యూత్ వైస్ ప్రెసిడెంట్ వేణు గౌడ్, యూత్ మండల వైస్ ప్రెసిడెంట్ షేక్ సర్వరాజ్, సోషల్ మీడియా ఏశివకుమార్, జి శరణ, జే చంద్ తదితరులు పాల్గొన్నారు.

## బిజ్వార్‌లో ఇంటింటి ప్రచారం



**ఊట్కూర్ :** మండలంలోని బిజ్వార్ గ్రామంలో 13వ బూత్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేష్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు . మహబూబ్ నగర్ మరింత అభివృద్ధి చెందాలంటే చల్లా వంశీచంద్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా బీఆర్ఎస్ ప్రచారం

**ఊట్కూర్ :** మండలకేంద్రంలోని కాల్వల్ వీధిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహబూబ్‌నగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని మన్నే శ్రీనివాస్‌రెడ్డిని ప్రజలు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, వడ్ల మునప్ప , రహీం , బాల్‌రామ్ , ఖాలిక్ , రవి , ఆసిఫ్ , ఉదయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**చిన్నపొర్ల గ్రామంలో..**

మండలంలోని చిన్నపొర్ల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని ఇంటింటి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్



**నారాయణపేటటౌన్ :** పార్లమెంట్ ఎన్నికలను పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. సోమవారం పీ.ఓ లు సహాయ పీఓ, ఓ.పీ.ఓ లకు ఎన్నికల నిర్వహణ, ఈవీఎం లపై జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఒక్కో తరగతి గదిలో కొంత మంది పీ.ఓ, సహాయ ఏ.పీ. ఓ. ఓ. పి.ఓ లకు నిర్వహించిన ఈ శిక్షణను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ రోజు పాటించాల్సిన బాధ్యతలు, చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టరః మాట్లాడుతూ అందరూ ఫారం 12ఏ ఇవ్వాలన్నారు. 17 సీ పై బీ.ఎల్.ఏ సంతకం తీసుకోవాలన్నారు. డబుల్ చెక్ చేసుకోవాలని, రెండు బ్యాలెట్ లు ఉన్నాయని తెలిపారు. హ్యాండ్ బుక్ చదుకోవాలి, మాక్ పోల్ నిర్వహించాలన్నారు. 13 న ఉదయం 7 నుంచి సాయంత్రం 6 వరకు పోలింగ్ ఉంటుందని పేర్కొన్నారు. ఈ.వీ.ఎంల నిర్వహణలో కానీ, వివిధ రకాల ఫారాలు నింపడంలో కానీ మరేదైనా చిన్న అనుమానం వచ్చినా ఇక్కడే మాష్టర్ ట్రైనర్ ద్వారా నివృత్తి చేసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజు మాత్రం తప్పు జరగడానికి వీలు లేదని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు విధుల పట్ల కఠినంగా ఉండాలని సూచించారు. ఏమైన ఇబ్బందులు వస్తె సెక్టోరియల్ అధికారులకు తెలియజేసి సహాయం పొం దాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ జరిగే విధానంను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మయాంక్ మిత్తల్, అశోక్ కుమార్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంలపై అవగాహన పెంచుకోవాలి : కలెక్టర్

**నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల**



పార్లమెంటు ఎన్నికలలో వినియోగించి ఈవీఎం లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి బీ.ఎం సంతోష్ పీ ఓ, ఏ పీ ఓ, ఓ పి ఓ లకు సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి చౌరస్తా ఏకశిలా పాఠశాలలో పీఓ, ఏపీఓ, ఓపీఓ లకు ఏర్పాటు చేసిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ పొందిన పీ.ఓ , ఏ.పీ.ఓ, ఓ. పీ. ఓ లు పోలింగ్ బూత్ లలో సమర్థవంతంగా ఎన్నికల విధులను నిర్వర్తించాలన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లచే నివృత్తి చేసుకోవాలని, అన్ని అంశాలపై అవగాహనను పెంపొందించుకోవాలన్నారు. ఇదివరకు ఎన్నికల విధులు నిర్వహించిన వారు సైతం ట్రైనింగ్ క్లాసులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గద ర్శకాలు, నిబంధనలపై స్పష్టంగా తెలుసుకోవాలని సూచించారు. ఎలక్షన్ కమిషన్ ఎన్నికల విధులకు సంబంధించిన నియమ నిబంధనలతో కూడిన పూర్తి మెటీరియల్ ను అందించడం జరిగిందని, జాగ్రత్తగా విధులు నిర్వర్తిస్తే ఎలాంటి తప్పులకు ఆస్కారం ఉండదని అన్నారు. ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ ఉదయం చేపట్టాలని తెలిపారు. మాక్ పోల్ నిర్వహించిన తరువాత తప్పనిసరిగా ఇన్ఫర్మేషన్ మొత్తం క్లియర్ చేసుకోవాలని, పోలింగ్ జరిగే సమయంలో పోలింగ్ కేంద్రాలలో పాటించాల్సిన నిబంధనలు, కంట్రోల్ యూనిట్, వివిప్యాట్ లను సీల్ చేయడం, ఈ.వి.యం.లు,వివిప్యాట్ ల ఉపయోగం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ,మాక్ పోల్ నిర్వహణ, ఈవిఎం యంత్రాల పనితీరు, తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీ ఓ రామ్‌చందర్, తహసీ ల్దార్లు, ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ప్రెసిడింగ్ అధికారులు ఉన్నారు.

**విధులను సమర్థవంతంగా నిర్వహించాలి..**
**- అదనపు కలెక్టర్ అపూర్వ చౌహన్**

పార్లమెంటు ఎన్నికలలో భాగంగా మే 13 న జరగనున్న నేపథ్యంలో అధికారులు, సిబ్బంది విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ ఈవీఎంల శిక్షణలో అవగాహన పెంచుకొని ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఎన్నికల విధులు నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహన్ అన్నారు. సోమవారం గద్వాలలోని ఎం ఏ ఎల్ డీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎంలపై అవగాహన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సాధారణ ఎన్నికలు 2024 లోక్ సభ ఎన్నికల నిర్వహణలో పీ.ఓ , ఏ.పీ. ఓ , ఓ.పీ.ఓ ల పాత్ర చాలా కీలకమని, ఈవీఎం వాడకంపై పూర్తి స్థా యిలో అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నిర్దేశిత పత్రాలలో వివరాల నమోదు పూర్తి అవగా హన కలిగి ఉండాలని, పేపర్ సీలింగ్, ప్యాకింగ్ వంటి అంశాలపై శిక్షణ కార్యక్రమంలో పూర్తిగా తెలుసుకోవాలన్నారు. సెక్టోరల్ అధికారికి ఎప్పటికప్పుడు సమాచారం అందేలా చూడాలని, 17సీ డేటా పక్కాగా ఉండాలని సూచించారు. ఎన్నికల నిర్వహ ణకు సంబంధించిన సామాగ్రి, ఈవీఎంలు డిస్ట్రిబ్యు షన్ సెంటర్ నందు ఇవ్వబడతాయని, వాటిని చెక్ లిస్ట్ మేరకు సరిచూసుకోవాలని అన్నారు. మాక్ పోల్ జరపకుండా పోలింగ్ ప్రారంభించకూడదని, పీ.ఓ డైరీ, పీ.ఓ రిపోర్ట్ తదితర పత్రాలు ఎప్పటి కప్పుడు పీ.ఓ లు నమోదు చేయాలనీ సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే సంబంధిత సెక్టోరల్ అధికారికి, రిటర్నింగ్ అధికారికి తెలియ చేయాలన్నారు. విధులు కేటాయిం చబడిన పీ.ఓ లు, ఏపీఓలు, తదితర పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రానికి డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి ఈవీఎంలను పోలింగ్ సామాగ్రిని తీసుకెళ్లే టప్పటి నుంచి తిరిగి ఈవీఎంలను రిసెప్షన్ కేంద్రంలో అప్పగించే వరకు బాధ్యతగా అప్రమ త్తంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు.



# మహిళలను వేధింపులకు గురిచేస్తే చర్యలు తప్పవు

• ఏఎస్ఐ శ్రీదేవి




**నారాయణపేటటౌన్ :** మహిళలు, అమ్మాయిలను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని ఏఎస్ఐ శ్రీ దేవీ హెచ్చరించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల ఆవరణలో ఓపెన్ ఇంటర్ పరీక్ష రాయడానికి వచ్చిన విద్యార్థులకు షీ టీం పోలీసులు పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఎస్ ఐ శ్రీ దేవీ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా పరిధిలో మహిళలను, అమ్మా యిలను ఎవరైనా వేధింపులకు గురిచేసిన, ప్రేమ పేరుతో వేధించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లాలో మహిళలు, చిన్నపిల్లల పై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతో షీ టీమ్ పోలీసులు పని చేస్తున్నారని అన్నారు. మహిళల రక్షణకు షీ టీమ్స్ పోలీసులను సంప్రదించాలని కోరారు. ఎవరైనా వేధింపులకు గురైతే జిల్లా షీ టీం నెంబర్ 8712670398 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచి వేధింపులకు గురి చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ల చూపే మోసపూరిత ఆశలకు గురి కాకుండా జాగ్రత్తగా ఉండాలని, సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీం పోలీసులు బాలరాజు, సమీన, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రచారం



**ఊట్కూర్ :** మండలంలోని పగిడిమారి, వల్లంపల్లి , అమీన్‌పూర్ , ఓబులాపూర్ గ్రామాలలో సీపీఐ (ఎంఎల్ ) మాస్ లైన్ ఆధ్వర్యంలో కరప త్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు చెన్నప్ప మాట్లాడుతూ దేశంలోని ఆకలి, నిరుద్యోగం, ధరల పెరుగుదల, మహిళలు దళితుల పై దాడులు మాట్లాడకుండా కేవలం మతం పేరుతో బీజేపీ ఓట్లు అడుగుతున్నదని, బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో అభ్యర్థులు ఓట్లు అడగడానికి వచ్చినపుడు సమస్యలపై నిలదీయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం పట్టివేత



**నారాయణపేటటౌన్ :** పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నారాయణపేట పోలీసులు జిల్లా కేంద్రంలో సోమవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా కోటకొండ గ్రామానికి చెందిన లక్ష్మీకాంత్ గౌడ్ అక్రమంగా మద్యం తీసుకెళ్తుంటే నారాయణపేట పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా అట్టి మద్యం 16.560 లీటర్లు, వాటి విలువ రూ.18,216లు ఉంటుందని పేర్కొన్నారు. అక్రమంగా మద్యం తీసుకెళ్తున్న లక్ష్మీకాంత్ గౌడ్ పై సీఐ శివ శంకర్ ఆదేశాల మేరకు.. కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మద్యం, నగదు, బంగారం, తదితర విలువైన వస్తువులు రవాణా చేయరాదన్నారు. అలాచేస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

## ప్రజా ఫిర్యాదులను పరిష్కరించాలి

• ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేటటౌన్ :** ప్రజావాణిలో బాగంగా వివిధ సమస్యలపై సోమవారం వచ్చిన ఏడు ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుంచి స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఫిర్యాదులను చట్టప్రకారం పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్ఐలకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించు కోవాలని ఫిర్యాదుదారులకు సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని, వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని, ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## నిర్భయంగా సమస్యలు తెలియజేయాలి : ఎస్పీ



**జోగులాంబ గద్వాల :** ఫిర్యాదు దారులు నిర్భయంగా తమ సమస్యలను పోలీస్ స్టేషన్ లలో తెలియజేస్తే వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా పరిశీలించి పోలీస్ అధికారులు పరిష్కరించడం జరుగుతుందని ఎస్పీ రితిరాజ్ పేర్కొన్నారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న గ్రీవేన్స్ డే కార్య క్రమం సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించారు. వివిధ ప్రాం తాల నుంచి వచ్చిన 05 మంది బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీస్ జిల్లా ఎస్పీ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులలో భూమి తాకట్టు పెట్టి డబ్బులు అప్పుగా తీసుకొనగా ఇప్పుడు డబ్బులు తీసుకొని తమ భూమిని తమకు ఇవ్వమంటే ఇవ్వడం లేదని -01 ఫిర్యాదు.. గురుకులంలో సీటు ఇప్పిస్తానని డబ్బులు తీసుకొని సీటు ఇప్పించకపోగా డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని ఒక ఫిర్యాదు. భూమిని సర్వే చేసేందుకు ప్రభుత్వ సర్వేయర్‌ను తీసుకెళ్తే ప్రక్క భూమి వారు సర్వేను అడ్డుకుంటున్నారని ఒకటి, ఇతర అంశాలకు సంబంధించి రెండు ఫిర్యా దులను పరిశీ లించారు. ఫిర్యాదులపై క్షేత్రస్థా యిలో విచారణ జరిపి చట్టప రమైన చర్యలు తీసుకొవాలని సంబంధిత పోలీస్ అధికా రులను ఎస్పీ ఆదేశించారు. ఫిర్యాదుదారులు తమ సమస్యలను స్వే చ్ఛగా, నిర్భయంగా పోలీస్ స్టేషన్‌లలో తెలియజేయాలని, వచ్చిన ఫిర్యాదులపై అధికారులు వాస్తవాలను తెలుసుకొని చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదినం



**నారాయణపేటటౌన్ :** బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు విజయసాగర్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి 60వ జన్మదినాన్ని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. గొడుగు గెరి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక చిల్డ్రన్ ఆసుపత్రిలో పండ్లు బ్రెడ్‌లు పంపిణీ చేశారు. అనంతరం బీ.ఆర్.ఎస్. జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్. పట్టణ అధ్యక్షుడు విజయ్ సాగర్, ప్రధాన కార్యదర్శి అమ్మపల్లి చెన్నారెడ్డి, విశ్రాంత ప్రిన్సిపాల్ కే.సుదర్శన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, కన్నా జగదీష్, బుల్లెట్ రాజు, సురేందర్ రెడ్డి, బోయ లక్ష్మన్, మహిముద్ అన్సారీ, ఫిరోజ్, జాకీర్ హజారే, తాజోద్దీన్, అన్వర్ మైను, తాకి మొజాన్, వహీద్, కడెంపల్లి రఘు, లక్ష్మన్ సిద్ధన్, రఘు, పోషల్ సంతోష్, చెన్నారెడ్డి, కడమంచి నారాయణ, బట్టి రవి, అప్పి తదితరులు పాల్గొన్నారు.

## తూకాల్లో మోసం జరిగితే సరి చేస్తాం

• చౌకదార దుకాణాల ..

**మండల అధ్యక్షులు పెద్దజట్రం వెంకటేష్**

**ఊట్కూర్ :** మండలంలోని చౌకధర దుకణాలలో తూకంలో మోసం జరిగితే లోట్లు పాట్లు ఉంటే సరి చేయడానికి తన వంతు కృషి చేయడం జరుగుతుందని చౌకధర దుకాణాల మండల అధ్యక్షులు పెద్దజట్రం వెంకటేష్ పేర్కొన్నారు. సోమవారం నవ తెలంగాణ దిన పత్రికలో చౌకధర దుకాణాలలో తూకంలో మోసం అనే వార్తకు ఆయన స్పందించారు. ఈ సందర్భంగా ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ చౌకధర దుకాణాల డీలర్లు తూకాల్లో మోసాలు జరగకుండా చూడడం జరుగుతుందని పేర్కొన్నారు. సామాన్యంగా ఎక్కువ శాతం తూకల్లో మోసం ఎక్కడ జరగడం లేదని, ఎక్కడైనా జరిగితే వాటిని సరిచేయాలని డీలర్లకు సూచించడం జరుగుతుందని అన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం...

నవ తెలంగాణ వెల్దండ



పోతేపల్లి గ్రామానికి చెందిన ఎగిరిశెట్టి శంకరయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వెల్దండ యువజన బిఆర్ఎస్ నాయకుడు తగుళ్ల కొండల్ యాదవ్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ. 3వేల ఆర్థిక సహాయం అందజేశారు. శంకరయ్య మృతి ఎంతో బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు వావిళ్ళ కొండలు, నిరంజన్ గౌడ్, యాదయ్య, యాదగిరి, చిన్న సైదయ్య, అంజి యాదవ్, కిట్టు యాదవ్,వరుణ్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు...


# నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక





## ఉమ్మడి మహబూబ్‌నగర్

మంగళవారం | మే 07, 2024 | www.navatelangana.com


## గ్రామీణ క్రీడాకారులకు చేయూత అందిస్తా..

నవ తెలంగాణ వెల్దండ



గ్రామీణ క్రీడాకారులకు చేయూత అందిస్తానని ఫుడ్ కమిషన్ చైర్మ న్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలో ని రాచూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ఆర్ పి ఎల్ 4 క్రికెట్ టోర్న మెంట్ ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లడుతూ.. యువత చదువు తో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా ఆదుకుం టానని అన్నారు. పేద క్రీడాకారులకు అండగా ఉంటానని పేర్కొన్నారు. అనంతరం నిర్వాహకులు , క్రీడాకారులు శాలువాతో గోలి శ్రీనివాస్ రెడ్డి నీ సన్మానించారు.ఈ కార్య క్రమంలో మాజీ ఎంపిపి పుట్ట రామ్ రెడ్డి , మాజీ వైస్ ఎంపిపి అనిల్ కుమార్, ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య , నాయకులు ఈశ్వరయ్య, శేఖర్, రాఘవేందర్ రెడ్డి ,రాధా కిషన్, తాజుద్దీన్, గుత్తి జంగయ్య, రమేష్ ,సుధీర్, బాలకృష్ణ ,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా ప్రవీణ్ కుమార్ గెలుపుకు సహకరించాలి

- ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి..



నవ తెలంగాణ వెల్దండ

నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపుకు పార్టీల కతీతంగా ప్రజలందరూ సహకరించి గెలిపించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోరి శ్రీనివాసరెడ్డి ప్రజలను కోరారు.వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామం లో సోమవారం ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి గ్రామస్తులతో ఆత్మీయ సమా వేశం నిర్వహించారు. అనంతరం గోలి శ్రీనివాస్ రెడ్డి ఉపాది హామీ కూలీలతో మాట్లాడారు. పార్టీలకు అతీతంగా ప్రవీణ్ కుమార్ విజయం కోసం కృషి చేయా లని కోరారు. పేద ప్రజల కోసం మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని అన్నారు. ప్రవీణ్ కుమార్ ను గెలిపిస్తే సమస్యలపై పార్లమెంట్ లో ప్రశ్నిస్తాడని అన్నారు. నాగర్ కర్నూల్ పార్ల మెంట్ స్థానం లో కచ్చితంగా ప్రవీణ్ కుమార్ విజయం సాధిస్తారని అన్నా రు.ఈ కార్య క్రమంలో మాజీ ఎంపిపి పుట్ట రామ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి అనిల్ కుమార్, ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య, సింగల్ విండో డైరెక్టర్ డైరెక్టర్ లు శేఖర్, రాఘవేందర్ రెడ్డి, రాజు, నాయకులు రాధా కిషన్, తాజుద్దీన్ నాగయ్య, రాజు, రమేష్ , సుధీర్, బాలకృష్ణ ,వెంకటేష్ ,వుమ్మర్ పాషా, శివ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో వసతులు ఉండాలి

- పరిశీలించిన అబ్జర్వర్ శెవాంగ్ గ్యాచో



నవతెలంగాణ మదనాపురం

మదనాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలో ఉన్న నాలుగు పోలింగ్ బూత్ కేంద్రాలను ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ శెవాంగ్ గ్యాచో బుటియా ఐఎఎస్ సోమవారం రాత్రి ఆకస్మికంగా పరిశీలించారు.పోలింగ్ కేంద్రాల్లో ఉన్న వసతుల గురించి స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన పలు విషయాలపై మాట్లాడారు.ర్యాంపు వెంటిలేటర్,మంచినీరు,వాష్ రూమ్,టాయిలెట్స్,పోలింగ్ స్లిప్పుల పంపిణి గురించి ఆరా తీశారు.ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉండేటట్లు చూడాలని వివరించారు.కార్యక్రమంలో తహశీల్దార్ అబ్రహాం లింకన్,ఎస్సై శేఖర్ రెడ్డి, సెక్టరల్ అదికారులు కృష్ణయ్య,నరేష్,ఆర్ఐ రాజేశ్వరి, బిఎల్ఓలు శారద,రజిత,పుష్ప,అరుణ తదితరులు ఉన్నారు.

## గడ్డి వాము దగ్ధం.. లక్ష రూపాయల ఆస్తి నష్టం..



నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల పరిధిలోని రేవల్లి గ్రామానికి చెందిన పోలె శేఖర్ అనే రైతుకు చెందిన గడ్డివాము దగ్ధమైనట్లు స్థానిక రైతులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రేవల్లి గ్రామానికి చెందిన పోలె శేఖర్ వ్యవసాయ పొలం వద్ద గల గడ్డి వాముతోపాటు దాని పక్కనే ఉన్న స్ప్రింక్లర్ పైపులు(10 సెట్టుల పైపులు) అన్ని దగ్ధం అయ్యాయి. సుమారు లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు పోలె శేఖర్ మరియు కుటుంబ సభ్యులు బోరున విలపిస్తు తెలిపారు. ఈ సంఘటనపై స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయ్యూబ్ పాషా స్పందించి స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వపరంగా ఆదుకుంటామని భాదిత రైతుకు భరోసా కల్పించారు.

## ప్రమాద బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే....



నవ తెలంగాణ వెల్దండ

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల సమీపంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కారు ఢీకొని తీవ్రంగా గాయపడిన వెంకటాపూర్ గ్రామానికి చెందిన పరుశురాములును కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పరామర్శించారు. వెల్దండ మండల కేంద్రంలోని యెన్నం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పరశురాములను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. భార్య మంజులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు. అలాగే మృతి చెందిన నరేష్ కుటుంబానికి ప్రభుత్వ పరంగా నష్ట పరిహారం చెల్లించాలని ఆయన కోరారు . క్షతగాత్రుని మెరుగైన వైద్యం కోసం నిమ్స్ తరలించాలని అక్కడ వైద్యులు సూచించడంతో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నిమ్స్ ఆర్ ఎం ఓ తో మాట్లాడి పరశురాములకు వైద్యం అందించాలని సూచించారు. ఆయన వెంట జడ్పీటీసీలు ఉప్పల వెంకటేష్, విజీతా రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య నాయకులు నిరంజన్ ఉన్నారు..

# ఈవీఎం లపై అవగాహన కలిగి ఉండాలి

- పిఓ, ఏపీఓ, ఓపిఓలకు

ఎన్నికల అధికారి బి ఎం సంతోష్ సూచన



నవ తెలంగాణ- ఇటిక్యాల

సోమవారం జిల్లా కేంద్రంలోని ఆలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి చౌరస్తా ఏకశిలా పాఠశాలలో పిఓ, ఏపీఓ, ఓపిఓ లకు ఏర్పాటు చేసిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో జోగులమ్మ గద్వాల జిల్లా ఎన్నికల అధికారి బిఎం సంతోష్ పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శిక్షణా కార్యక్రమాల్లో శిక్షణ పొందిన పి.ఓ, ఏ.పి.ఓ, ఓ.పి.ఓలు పోలింగ్ బూత్ లలో సమర్థవంతంగా ఎన్నికల విధులను నిర్వర్తించాల న్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లచే నివృత్తి చేసుకోవాలని, శిక్షణ తరగతులను పూర్తిగా అర్థం చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై పరిపూర్ణమైన అవగాహనను పెంపొందించుకోవాలన్నారు. ఇది వరకు ఎన్నికల విధులు నిర్వహించిన వారు సైతం ట్రైనింగ్ క్లాసులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనల గురించి స్పష్టంగా తెలుసుకోవాలని సూచించారు. ఎలక్షన్ కమిషన్ ఎన్నికల విధులకు సంబంధించిన నియమ నిబంధనలతో కూడిన పూర్తి మెటీరియల్ ను అందించడం జరిగిందని, జాగ్రత్తగా విధులు నిర్వర్తిస్తే ఎలాంటి తప్పులకు ఆస్కారం ఉండదని అన్నారు. ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ ఉదయం చేపట్టాలని తెలిపారు. మాక్ పోల్ నిర్వహించిన తరువాత తప్పనిసరిగా ఇన్ఫర్మేషన్ మొత్తం క్లియర్ చేసుకోవాలని, పోలింగ్ జరిగే సమయంలో పోలింగ్ కేంద్రాలలో పాటించాల్సిన నిబంధనలు, కంట్రోల్ యూనిట్, వివిప్యాట్ లను సీల్ చేయడం, ఈ.వి.యం.లు,వివి ప్యాట్ ల ఉపయోగం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ,మాక్ పోల్ నిర్వహణ, ఈవిఎం యంత్రాల పని తీరు, తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ రామ్ చందర్, తహసీల్దార్లు, ప్రిసైడింగ్ అధికారులు, సహయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర ప్రెసిడింగ్ అధికారులు, తదితరులు ఉన్నారు.

## మానవత్వాన్ని చాటిన ఉపాధ్యాయులు

- దొరికిన బంగారం, నగదు, విలువైన వస్తువులను బాధితులకు అందజేసిన ఉపాధ్యాయులు
- జహీర్ అజాద్, సుభాష్‌లకు అభినందనల వెల్లువ
- సమాజానికి ఆదర్శంగా నిలిచిన ఉపాధ్యాయులు



నవతెలంగాణ-రంగారెడ్డి డెస్క్

తమకు దొరికిన బంగారం, నగదు, విలువైన వస్తువులను బాధితులకు అందజేసిన ఉపాధ్యాయులు జహీర్ అజాద్, సుభాష్‌లకు అభినందనలు తెలుపుతున్నామని ఇలాంటి వారిని సమాజం ఆదర్శంగా తీసుకోవాలని అరుట్ల మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ కావలి శ్రీనివాస్‌లు అన్నారు. వారు మాట్లాడుతూ.. మంచాల గ్రామానికి చెందిన గ్యార కృష్ణ. స్వాతి దంపతులు తమ దగ్గరి బంధులవులను హాస్పిటల్‌లో పరామర్శించి ఆదివారం రాత్రి 7 గంటల సమయంలో వారి స్వగ్రామానికి తిరిగి వస్తుండగా తమ బ్యాగును సీతారాంపేట్ దగ్గర జార విరుచు కోగా ఆ బ్యాగును వెనుకాల వస్తున్న ఉపాధ్యాయులు ఎస్‌కే.జహీర్ అజాద్, సుభాష్‌లు గమనించి ఆ బ్యాగును తెరచి చూడగా అందులో 3 తులాల బంగారం, నగదు, విలువైన వస్తువులు, కాగితాలు ఉన్నాయని గమనించి అందులో ఉన్న ఆధార్ కార్డులో ఉన్న సమాచారంతో అదేరాత్రి వారి ఇంటికి వెళ్లి ఇచ్చారని తెలిపారు. బ్యాగు పోయిందని తీవ్రంగా ఆందోళనతో వెతుకుతున్న సందర్భంలో దొరుకదు అనుకున్న ఆ బ్యాగును ఇవ్వడంతో వారి ఆనందానికి అవధులు లేవని తెలిపారు. వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## కార్మిక చట్టాలను కాలరాసిన బీజేపీని ఓడించాలి

- ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కె.చందు యాదవ్




నవతెలంగాణ-రంగారెడ్డి డెస్క్

కార్మిక చట్టాలను కలరాస్తున్న నరేంద్ర మోడీ సర్కార్ ఓడించండని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కె చందు యాదవ్ అన్నారు. మియాపూర్‌లో ఏఐటీయుసీ శేర్లింగంపల్లి ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ..40 కార్మిక చట్టాలను 4 కోడుల కిందికి మార్చిన మోడీ సర్కార్‌ను ఈఎన్నికల్లో ఇంటికి పంపవలసిన అవసరముందన్నారు. ప్రభుత్వ సంస్థలైన ఎల్ఐసీ, బీఎస్ఎన్ఎల్, రైల్వే, విమానం, స్టీల్ ఫ్యాక్టరీలు ప్రభుత్వఫ్యాక్టరీలు, వ్యవసాయ చట్టాలను కాలరాసిన మోడీ నైతిక బాధ్యత వహించి ఎలక్షన్ నుంచి తప్పుకోవాలన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం ఏఐటీయూసీ నూతన అధ్యక్షునిగా కే.చందుయాదవ్, తుపాకుల రాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాములన్న మాట్లాడుతూ..గతంలో శేర్లింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ఎన్నో ఆటోస్టాండ్లు నెలకొల్పిన ఘనత ఉందని కార్మికుల హక్కుల కోసం పోరాటం చేస్తానని ఏఐటీయూసీని పూర్వవైభవం తెస్తానన్నారు. కార్యక్రమంలో శేర్లింగంపల్లి నియోజకవర్గం ఏఐటీయూసీ నాయకులు, టి.కృష్ణ,టి.మహేష్, ఎస్.కొండలయ్య, డి.నిరంజన్, పర్వతాలు, తిరుపతయ్య పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి చిల్లర మాటలు మానుకోవాలి




- భువనగిరి పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్
- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి నిధులు తీసుకువస్తా

నవతెలంగాణ-రంగారెడ్డి డెస్క్

సీఎం రేవంత్ రెడ్డి చిల్లర మాటలు మాను కోవాలనీ, లేకపోతే ప్రజలే బుద్ధి చెబుతారనీ భువనగిరి పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ అన్నారు.ఆదివారం రాత్రి మంచాల మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ రోడ్ షో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 35 ఏండ్లుగా రాజకీయాల్లో ఉన్నానని, ఏ పార్టీ వాళ్లు తనకు ఎంపీగా అవకాశం ఇవ్వలేదన్నారు. కేవలం కేసీఆర్ అవకాశం కల్పించారన్నారు. ఏ రాజకీయ పార్టీలో ఉన్న అందరి గురించి ఆలోచించే వ్యక్తిని తానని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి అధిక నిధులు తీసుక వచ్చి భువనగిరి పార్లమెంటు ప్రాంతం అభివృద్ధి కృషి చేస్తానని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, జనగామ మాజీ ఎమ్మెల్యే ముత్తి రెడ్డి, రాష్ట్ర నాయకులు మంచి రెడ్డి ప్రశాంత్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు చీరాల రమేష్, ఎంపీపీ జాటోత్ నర్మద లచ్చిరాం, ఏఎంసీ మాజీ చైర్మెన్ ఏర్పుల చంద్రయ్య, పీఏసీఎస్ చైర్మెన్ బుస్సు పుల్లా రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కాట్రోత్ బహదూర్, నాయకులు మొద్దు సికిందర్ రెడ్డి, నర్సింగ్ వెంకటేష్ గౌడ్, ఈడీజానీ పాషా, జాంబుల కిషన్ రెడ్డి, అనిరెడ్డి జగన్ రెడ్డి, రావుల శంకర్, గ్రామ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజేష్,ప్రధాన కార్యదర్శి రావుల ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## ఆటో క్యాబ్ డ్రైవర్లను అన్ని విధాలా ఆదుకుంటాం





- కొండా విశ్వేశ్వర్ రెడ్డి
- తెలంగాణ ప్రయివేటు ట్రాన్స్ పోర్ట్ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో సదస్సు
- ఆటో డ్రైవర్లను మోసం చేసిన కాంగ్రెస్

నవతెలంగాణ-శంషాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాల వల్ల పూర్తిగా నష్టపోయిన ఆటో క్యాబ్ డ్రైవర్లను అన్ని విధాలా ఆదుకుంటామని చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం శంషాబాద్‌లో తెలంగాణ ప్రైయివేట్ ట్రాన్స్‌పోర్ట్ మద్దూర్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షులు చింతల నందకిషోర్ ఆధ్వర్యంలో డ్రైవర్ల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్ ప్రయాణం కల్పించడంతో ఆటో ఇతర డ్రైవర్ల పొట్ట కొట్టిందన్నారు. తాను ఎంపీగా గెలిచిన వెంటనే ఆటో క్యాబ్ ఇతర డ్రైవర్ల సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఒకరిని సంతోష పెట్టి మరికొందరిని ఇబ్బందులు గురి చేయడం కాంగ్రెస్ నైజమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయంతో ఆటో, క్యాబ్ డ్రైవర్ల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందన్నారు. డ్రైవర్లను ఆదుకుంటామని చెప్పిన మాటలు నీటిమూటలుగానే మిగిలాయన్నారు. ఆటో డ్రైవర్లను రోడ్డు పాలు చేసిన కాంగ్రెస్‌కు సార్వత్రిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. డ్రైవర్ల జీవనం కోసం ఎలాంటి ఆంక్షలు లేకుండా ముద్రలోన్ ఇప్పిస్తానని తెలిపారు. కార్మికులకు ప్రమాద బీమాతో పాటు అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు వారికి న్యాయం జరిగేటట్లు చూస్తామన్నారు. సమావేశంలో రంగారెడ్డి జిల్లాకు భారతీయ మజ్దూర్ యూనియన్ ముఖ్య నాయకులు, సభ్యులు పాల్గొన్నారు

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు కోసం ఎన్నారై ఆరాటం

- న్యూజిలాండ్‌లో చల్లటి ఏసీలో ఉద్యోగం చేసే ఆయన మండుటెండల్లో ప్రచారం
- ఆర్ఎస్పీ సపోర్టర్స్ పేరుతో వినూత్న కార్యక్రమాలు
- పార్టీలకతీతంగా ఓట్లు వేయాలని వేడుకోలు
- ఆయనతో పరిచయం లేకున్నా.. గెలిస్తే.. పేద పిల్లలకు ఉపయోగపడతాడన్న ఆశతోనే..
- నామినేషన్‌కు విరాళం ఒకరు రూ.1 గూగుల్ పేతో సేకరించిన దాదాపు రూ.17వేల500 అందజేత

నవతెలంగాణ-రంగారెడ్డి డెస్క్








నాగర్ కర్నూల్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు కోసం ఓ ఎన్నారై అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఆయన గెలుపు కోసం అభ్యర్థిగా ప్రకటించినప్పటి నుండి వినూత్న కార్యక్రమాలతో పార్టీలకతీతంగా కార్యక్రమాలు చేపడుతూ మండలంలో ప్రత్యేకంగా ఆకర్షణగా నిలుస్తున్నారు. వివరాల్లోకి వెళితే..మాడ్గుల మండలంలోని అప్పారెడ్డిపల్లికి చెందిన ఎన్నారై గోవింద్ శ్రీధర్ ఉద్యోగ రీత్యా న్యూజిలాండ్‌లో నివాసం ఉంటున్నప్పటికీ ఇటీవల గ్రామానికి విచ్చేసిన ఆయన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు కోసం పాటుపడుతూ కృషి చేస్తున్నారు. 'పార్టీలకతీతంగా ఆర్ఎస్పీ సపోర్టర్స్' పేరుతో వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పార్టీలకతీతంగా కలిసి వచ్చిన కొంతమంది యువకులతో గ్రామాల్లో ఫ్లెక్సీలు పెట్టి ఆర్ఎస్పీ గతంలో చేసిన కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఉన్నత విద్యావంతుడు, పేదల సమస్యలు తెలిసిన వ్యక్తి, 10ఏండ్లు గురుకులాల కార్యదర్శిగా ఎంతో మంది పేద విద్యార్థులను ఉన్నతంగా ఎదిగేందుకు అవకాశం కల్పించిన వ్యక్తి, విజన్ ఉన్న నాయకుడు అంటూ వివరిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆయన నామినేషన్ ఖర్చులు నిమిత్తం ఒకరు రూ.1 గూగుల్ పే విరాళం పేరుతో సేకరించిన దాదాపు రూ.17వేల500 ప్రవీణ్ కుమార్‌కు అందజేశారు. అదేవిధంగా ఆయనపై ప్రత్యేకంగా తయారు చేయించిన జెండాలు, కరపత్రాలు, రిస్ట్ బ్యాడ్జీలు, తల రూమాల్స్, బైక్ స్టిక్కర్లను పంచిపెట్టారు. న్యూజిలాండ్‌లో ఏసీ రూముల్లో సాఫ్ట్వేర్‌గా ఉద్యోగం చేసుకుంటున్నా ఆయన ఆర్ఎస్పీ గెలవాలన్న సంకల్పంతో ఎర్రటి ఎండలను సైతం లెక్కచేయకుండా గ్రామాల్లో తండాలలో ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి ప్రవీణ్ కుమార్ గెలవాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. వారు పని ఎక్కడ చేసినా చెరువులు, చెలకలు, గుట్టలు ఎక్కడ చేసినా ఓట్లు పార్టీల పరంగా, కులం, మతం ఆధారంగా కాకుండా నిజాయితీపరునికి, మంచి చేసే వ్యక్తులకు, ముఖ్యంగా మన పిల్లలకు ఉపయోగపడే వ్యక్తులకు ఆలోచించి వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## తాగిన మైకంలో భర్తను నరికిన భార్య

బిజినేపల్లి : తాగిన మైకంలో భర్తను నరికిన భార్య ఘటన మండలంలోని మా అమ్మాయి పల్లి గ్రామంలో దారుణం చోటు చేసుకున్నది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం అదే గ్రామానికి చెందిన నక్క నాగయ్య వయసు 48 భార్య లక్ష్మి ఇద్దరికీ 25 సంవత్సరాల క్రితం వివాహం జరిగిం. ఇద్దరు మద్యానికి బానిసై ఈ క్రమంలో సోమవారం తాగిన మైకంలో లక్ష్మి భర్తతో గొడవ పడ్డారు ఆ సమయంలోనే కోపోద్రోక్తై గురై భార్య లక్ష్మి పక్కనే ఉన్న గొడ్డలితో భర్త తలపై నరికింది గ్రామస్తులు వెంటనే 108 సహాయంతో జిల్లా ఆసుపత్రికి తరలించగా భార్య లక్ష్మి బిజినేపల్లి పోలీసులు అదుపులో తీసుకున్నారు నాగయ్య పరిస్థితి విషమంగా ఉండడం గాంధీ ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యలోనే చనిపోయాడు దీంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి

## ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి.

వెల్దండ : మే 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికలలో 18 సంవత్సరాల నిండి ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని ఉపాధి హామీ ఎపిఓ ఈశ్వర్ జి అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ , వెల్దండ ఎంపీడీవో ఆదేశాల మేరకు వెల్దండ మండల పరిధిలోని కొట్రా గ్రామంలో క్రమబద్ధమైన ఓటర్ల విద్య ఎన్నికల భాగస్వామ్యం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఓటు తెలుసుకొని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.టిఏ సత్యనారాయణ ఫీల్డ్ అసిస్టెంట్ చెన్నయ్య గ్రామస్తులు ఉన్నారు.

## జన జాతర సభకు భారీగా తరలిన సరితమ్మ దళం.

ధరూర్ : గద్వాల జిల్లా ఎర్రవల్లి లో జరిగే రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి జన జాతర సభకు ధరూర్ మండల కేంద్రం మరియు పలు గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ దళం ధరూర్ మండల నాయకులు డియర్ శ్రీధర్ ఆధ్వర్యంలో బయలు దేరడం జరిగింది. కార్యక్రమంలో కురువ శ్రీనివాసులు, వెంకటేష్ నాయుడు, ఎంటికల హనుమంతు ,రాములు శ్రీనివాస్, సత్తన్న, లాజర్ తిమ్మప్ప, గోసిగోవిందు, దుబ్బన్న వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.